ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com




సంపుటి-1 | సంచిక - 125 | మంగళవారం 3 ఫిబ్రవరి 2026 | పేజీలు - 8 వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



## రాష్ట్రానికి అందనున్న
# భారీ నిధులు

### 16వ ఆర్థిక సంఘం మహా వరం.. ఏపీకి రూ 28,785 కోట్ల బంపర్ గ్రాంట్లు

- బడ్జెట్ లోటుకు భారీ ఊరట..
- గ్రామీణ - పట్టణ సంస్థలకు చరిత్రలో లేనంత కేటాయింపులు..
- గ్రాంట్ల నిష్పత్తిలో విప్లవాత్మక మార్పులు..
- విపత్తుల నిధుల్లోనూ భారీ ఊరట

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**

రాష్ట్రానికి ఈసారి కేంద్ర బడ్జెట్‌లో ఆశించిన స్థాయిలో నిధులు దక్కకపోవడంతో రాష్ట్రం మొత్తం నిరాశలో ఉన్న సమయంలో 16వ ఆర్థిక సంఘం సంచలన సిఫార్సులతో ముందుకొచ్చింది. రాష్ట్రానికి గతంలో ఎన్నడూ లేనంత భారీ స్థాయిలో కేంద్ర గ్రాంట్లు అందేలా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సులు చేసింది. ఈ సిఫార్సులను కేంద్రం పూర్తిస్థాయిలో అమలు చేస్తే ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం రూ.28,785 కోట్ల నిధులు అందనున్నాయి. ఇది రాష్ట్ర చరిత్రలో స్థానిక సంస్థలకు దక్కబోయే అతిపెద్ద కేటాయింపులలో ఒకటిగా మారనుంది.
రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్న నేపథ్యంలో ఈ నిధులు కీలకంగా మారనున్నాయి. 16వ ఆర్థిక సంఘం చేసిన సిఫార్సుల ప్రకారం గ్రామీణ స్థానిక సంస్థలకు రూ.16,627 కోట్లు, పట్టణ స్థానిక సంస్థలకు రూ.12,158 కోట్లు కేటాయించాలని కేంద్రానికి సూచించింది. ఈ నిధులు అందితే పంచాయతీలు, మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలు నిలిచిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించే అవకాశం లభించనుంది.ఇప్పటివరకు దేశవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ స్థానిక (మిగతా 2లో)

## ప్రజాస్వామ్యంపై
# కూటమి కత్తి

- రాష్ట్రంలో రాజ్యమేలుతున్న దాడుల రాజకీయం..
- వైసీపీ నేతలే లక్ష్యంగా కూటమి సర్కార్ దమనకాండ...
- పెట్రోల్ బాంబులు, బెదిరింపులకు వైసీపీ బెదరదు.. మాజీ మంత్రి బొత్సా



**తాడేపల్లి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**

రాష్ట్రంలో కొనసాగుతున్న దమనకాండపై వైఎస్సార్సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ నేతలనే లక్ష్యంగా చేసుకుని సీఎం చంద్రబాబు నేతృత్వంలో, నారా లోకేష్ ఆధ్వర్యంలో దాడులు కొనసాగుతున్నాయని ఆయన మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడిన బొత్స, గత మూడు రోజులుగా కూటమి ప్రభుత్వం విధ్వంసకర చర్యలకు పాల్పడుతోందని (మిగతా 2లో)

## అధికార మత్తులో
# అరాచకాలు

### నేతల ఇళ్లు, కార్యాలయాలే లక్ష్యంగా విధ్వంసం
### రూల్ ఆఫ్ లా అంటే ఇదేనా.. ప్రశ్నించిన రోజా



**చిత్తూరు (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**

అధికారం చేతుల్లో ఉందన్న అహంకారంతో తెలుగు దేశం పార్టీ అరాచకాలకు పాల్పడు తోందని వైఎస్సార్సీపీ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. డైవర్షన్ రాజకీయాల్లో భాగంగానే వైఎస్సార్సీపీ నేతలను లక్ష్యంగా చేసుకుని వరుస దాడులు జరుగుతున్నాయని ఆరోపించింది. ఈ నేపథ్యంలో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్సీపీ నేతలపై, వారి ఇళ్లు, కార్యాలయాలపై జరిగిన దాడులన్నింటినీ నగరి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆర్కే రోజా ఒకొక్కటిగా ప్రస్తావించారు. తాజాగా అంబటి రాంబాబు, జోగిరమేష్ ఇళ్లపై జరిగిన దాడులను ప్రముఖంగా ప్రస్తావించిన రోజా, గతంలో వలభనేని వంశీ, కొడాలి నాని, పేర్ని నాని, సీనియర్ నేత ముద్రగడ, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, చిత్తూరు రెడ్డప్ప నివాసాలపై జరిగిన దాడులను గుర్తు చేశారు. అలాగే కామిరెడ్డి నాని, కేతిరెడ్డి పెద్దారెడ్డి, అబ్బయ్య చౌదరి, భూమన కరుణాకర్ రెడ్డి ఇళ్లపై కూడా కూటమి పార్టీల శ్రేణులు దాడులు చేశాయని చెప్పారు.దాడిశెట్టి రాజా, ఉప్పల హారికా, ఉప్పల రాము, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌లపై దాడులు జరిగాయని, విడదల రజిని, దేవినేని అవినాష్‌లపై దాడికి యత్నించారని తెలిపారు. మార్గాని భరత్ కార్యాలయం, నంబూరి శంకర్రావు కార్యాలయం, హిందూపూర్ వైసీపీ కార్యాలయంపై జరిగిన దాడులనూ ఆమె ప్రస్తావించారు. వీటితో పాటు తనపై కూడా ఆర్పీని పెట్టి బూతుల తిట్టించారని రోజా ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వం మారి వైసీపీ అధికారంలోకి వచ్చాక ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందో గుర్తుంచుకోవాలని తెలిపారు. ఇక డెక్కన్ క్రానికల్, సాక్షి కార్యాలయాలపై కూడా టీడీపీ అండ్ కో పార్టీల దాడులు జరిగాయని పేర్కొన్న రోజా, చంద్రబాబు చెబుతున్న రూల్ ఆఫ్ లా అంటే ఇదేనా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రతిపక్షాలపై దాడులు కొనసాగితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆమె హెచ్చరించారు.

# రాష్ట్రంలో అలజడి సృష్టించే కుట్రలు

- రాష్ట్రంలో హింసను ప్రేరేపించే పనిలో వైకాపా..
- అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు..
- ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికి.. మనకీ తేడా ఉండదు
- వైకాపా కుట్రలతో టిడిపి నేతలు జాగ్రత్త...
- పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**

రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైకాపా కుట్రలు పన్నుతోందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని.. అలజడి సృష్టించేందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైకాపా పుట్టింది. ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ.. మనకీ తేడా ఉండదని చంద్రబాబు అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా అడ్డంగా దొరికిపోయింది. రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీని చీదరించుకుంటున్నారు. చేసిన పాపాలను దారిమళ్లించాలనేదివైకాపా కుట్ర. పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా. అది వైకాపా నేతలకు (మిగతా 2లో)



# ఆర్టీసిలో సంస్కరణలు

- ఏపిఎస్ ఆర్టీసి ఎండీగా క్రిష్ణబాబు
- 2026లోనే 2500 కొత్త బస్సులు..
- 1050 ఎలక్ట్రిక్ బస్సులు సిద్ధం..
- మరో 1480 బస్సుల కొనుగోలుకు ప్లాన్..
- మహిళల ఉచిత బస్సు పథకానికి మరింత పదును..
- 7,673 ఉద్యోగాల భర్తీకి ప్రతిపాదనలు



**విజయవాడ (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**

ఏపీఎస్ ఆర్టీసీ భవిష్యత్తును కొత్త దిశగా నడిపించే కీలక నిర్ణయాలు తీసుకున్నారు నూతన మేనేజింగ్ డైరెక్టర్ ఎంటీ కృష్ణబాబు. ఎండీగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆర్టీసీలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి ప్రణాళికలు, ప్రయాణికుల సౌకర్యాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్టీసీ సేవల్లో నాణ్యత పెంచడం, ప్రజల సంతృప్తి స్థాయిని మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు.ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది మొత్తం 2,500 కొత్త బస్సులను ఆర్టీసీ ఫ్లీట్లోకి తీసుకురానున్నట్లు కృష్ణబాబు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో వచ్చే 1,050 ఎలక్ట్రిక్ బస్సులను ఈ ఏడాది చివరికల్లా సేవల్లోకి తీసుకొస్తామని తెలిపారు. వీటితో పాటు రాష్ట్ర ప్రభుత్వం మరో 1,480 ఎలక్ట్రిక్ లేదా సీఎన్జీ బస్సుల కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని వెల్లడించారు. కాలం చెల్లిన బస్సులను దశలవారీగా రీప్లేస్ (మిగతా 2లో)

# ప్రజాగ్రహంతోనే దాడి

### వంగవీటి రంగాతో అంబటికి పోలికా.. మంత్రి కొల్లు



**విజయవాడ (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**

ప్రజాగ్రహంతోనే వైసీపీ నేత అంబటి రాంబాబుపై దాడి జరిగిందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. భ్రష్టుపట్టిన వైసీపీపై రోజు రోజుకూ ప్రజల్లో వ్యతిరేక పెరుగుతోందన్నారు. ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక కుల, మతాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. వంగవీటి మోహన రంగాతో అంబటి రాంబాబును పోల్చడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజల కోసం నిలబడిన రంగా స్థాయి ఏమిటి..? రోడ్డుపక్కన అంబోతులా మాట్లాడే అంబటి రాంబాబు స్థాయి ఏమిటి అంటూ ఫైర్ అయ్యారు. ప్రజలు ఆగ్రహంతో అంబటిపై దాడి చేస్తే దాన్ని కులానికి రుద్దే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మంత్రి విమర్శించారు.కులానికి అంటగట్టి రాజకీయ లబ్ది పొందే వైసీపీ కుటిల ప్రయత్నాలను ప్రజలు గమనించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లపై విమర్శలు చేసే (మిగతా 2లో)

# అన్నీ నేనే మాట్లాడాలా

### జనసేన ఎమ్మెల్యేలపై పవన్‌కళ్యాణ్ సీరియస్



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**

లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారంతో పాటు రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించేందుకు జనసేన పార్టీ జనరల్ బాడీ సమావేశం ఇవాళ జరిగింది. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు, ఇతర కీలక నేతలు పాల్గొన్నారు. అయితే ఈ భేటీలో అరవ శ్రీధర్ వ్యవహారంపై పవన్ కళ్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ అంశంపై పార్టీ నేతల స్పందన పేలవంగా ఉందని మండిపడిన పవన్, అందరి చిట్టా తన దగ్గరే ఉందని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.అరవ శ్రీధర్‌తో చిట్‌చాట్ చేసిన వీడియోలను వీణ అనే మహిళ తరచుగా విడుదల చేస్తుండటంపై పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో సమావేశం మధ్యలోనే ఆయన బయటకు వెళ్లిపోయారని పార్టీ వర్గాలు (మిగతా 2లో)

# స్థానిక సంస్థల ఎన్నికలు ఈఏడాదిలో జరిగేనా ?

- స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు..
- ఎన్నికల తేదీల నిర్ధారణపై అనిశ్చితి..
- కూటమి పార్టీల వ్యూహాలు, బలం పెంచుకునే యత్నం..
- పోరాటాలకు వైసీపీ సన్నద్ధం..
- జనగణన షెడ్యూల్‌తో ఎన్నికలకు బ్రేక్ ?
- ఆలస్యం.. సమీకరణాలపై ప్రభావం..

**మా బాబ్‌జాన్... అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**

పార్టీల అధినేతలు, ప్రధాన నాయకులు ఎన్ని సమస్యలతో సతమతమవుతున్నా గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం... ఇక సర్పంచ్ టైం ఐపోతోంది.. మళ్లీ టీడీపి తరపున ఫలానా వ్యక్తులు, వైసీపీలో ఫలానా వ్యక్తులు రెడీగా వున్నారటగా అంటూ ఎక్కడ నలుగురు గుమిగూడినా, ఎక్కడైనా టీ స్టాల్స్‌లో కూర్చున్నా ఇవే చర్చలే జరుగుతున్నాయి. రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ముగియనుండటంతో స్థానిక రాజకీయ చర్యలు సహజమే.. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ తేదీలే ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారాయి. కాగా రాష్ట్రంలో ప్రస్తుతం వివాదాస్పద వ్యాఖ్యలు, వాటి అనంతర పరిణామాలతో అధికార కూటమి--ప్రతిపక్ష వైసీపీ మధ్య రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత వస్తుందన్న అంచనాలు నెలకొన్నప్పటికీ, తాజా పరిణామాలు భిన్న దిశలో సంకేతాలు ఇస్తున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఓటర్ల జాబితాలపై కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తూ ప్రాథమిక స్థాయిలో కసరత్తు ప్రారంభించింది. మరోవైపు పార్టీ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కేడర్‌కు సూచనలు ఇచ్చారు. దీంతో ఎన్నికలు త్వరలోనే జరుగుతాయన్న భావన రాజకీయ వర్గాల్లో బలపడింది. కూటమిలోని మూడు పార్టీలు స్థానికంగా అభ్యర్థుల ఎంపిక, బలాబలాల అంచనాలపై దృష్టి పెట్టాయి. టీడీపీతో పాటు బీజేపీ, జనసేన స్థానిక సంస్థల్లో తమ ఉనికిని బలోపేతం చేసుకోవాలని భావిస్తున్నాయి. అదే సమయంలో వైసీపీ కూడా రాబోయే స్థానిక ఎన్నికలను కీలకంగా భావిస్తోంది. కడప జిల్లా పులివెందులలో జరిగిన జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ఎదురైన ఓటమి తర్వాత, రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఎన్నికల్లో సత్తా చాటాలని పార్టీ వ్యూహాలు రచిస్తోంది. అధికార కూటమిని లక్ష్యంగా చేసుకుని రాజకీయ పోరాటాలకు (మిగతా 2లో)



# రాష్ట్రంలో అలజడి సృష్టించే కుట్రలు

(మొదటి పేజీ (తరువాయి))

నచ్చడం లేదు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలకు పాల్పడుతున్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతాం. తెదేపా కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, నేతలు బాధ్యత తీసుకోవాలి. కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వైకాపా ట్రాప్‌లో పడొద్దు. అలా జరగకుండా పార్టీ నేతలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇకపోతే రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలు, శాంతిభద్రతల అంశం, పాలనలో మార్పులు వంటి విషయాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన తాజా ట్వీట్ చర్చకు దారితీసింది. వైసీపీపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్ర పునర్నిర్మాణాన్ని జీర్ణించుకోలేక వైసీపీలో ఫ్రస్టేషన్ పెరిగిందని చంద్రబాబు విమర్శించారు. ÷ాజకీయాలను నేరమయం చేయడమే వైసీపీ సిద్ధాంతమని, వారి పాలనలో చట్టవిరుద్ధ పాలనకు అనేక ఉదాహరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జగన్ హయాంలో చట్టాన్ని పక్కనపెట్టి, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన అనేక అక్రమాలు, చట్టవిరుద్ధ చర్యలే దీనికి నిదర్శనమని ప్రస్తావించారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ జగన్ పాలన కొనసాగిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో రూల్ ఆఫ్ లా గురించి ప్రధానంగా ప్రస్తావించారు. 2024 తర్వాతే రాష్ట్రంలో నిజమైన చట్టపాలన అమలవుతోందని స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో చట్టం పేరుకే ఉండేదని అధికారమే అన్నింటికీ ఆధారంగా మారిందని విమర్శించారు. ప్రజలకు న్యాయం అందాలంటే రాజ్యాంగమే సుప్రీమ్‌గా ఉండాలని, అదే తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే అధికారం ఎవరికీ లేదని, అది ఏ పార్టీకి చెందిన వారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని చంద్రబాబు అభివర్ణించారు. గతంలో క్షీణించిన శాంతిభద్రతల పరిస్థితిని పునరుద్ధరించామన్నారు. ప్రజల భద్రత, ప్రశాంత వాతావరణం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ఉద్ఘాటించారు. శాంతిభద్రతలను ఉల్లంఘించే ప్రయత్నాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో జరుగుతున్న పునర్నిర్మాణ పక్రియను చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని సీఎం విమర్శించారు. వారు విధ్వంసం చేసిన వ్యవస్థలను మళ్లీ నిర్మిస్తున్న తీరును చూసి అసహనంతో దూషణలకు దిగుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు సేవ చేయడం, వారికి సాధికారిత కల్పించడమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని స్పష్టం చేశారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ప్రభుత్వంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు సేవ చేయటం, వారికి సాధికారిత కల్పించటమే తమ ప్రభుత్వ సిద్ధాంతమని తెలిపారు. పాలనలో పారదర్శకత, చట్టబద్ధత, బాధ్యతాయుత పాలన తమ లక్ష్యాలని స్పష్టం చేశారు. వైసీపీ నిజ స్వరూపం ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతోనే ఆ పార్టీ నాయకులు అసహనంతో వ్యవహరిస్తున్నారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి పాలన విధించాలనడం కుట్రే

## టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామక్రిష్ణుడు

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్.. రాజకీయ ఆయుధాలుగా ప్రతీకారం, గూండాయిజం, నేరపూరిత కుట్రలనే ఉపయోగిస్తున్నారని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు విఫలమయ్యాయని చెబుతున్న జగన్, ఆయన అనుచరులు.. రాష్ట్రంలో ఆర్టికల్ 356 ప్రకారం రాష్ట్రపతి పాలన విధించాలని మాట్లాడటం పూర్తిగా రాజకీయ కుట్రేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అశాంతి, నేర కార్యకలాపాలకు జగన్, ఆయన అనుచరులే ప్రధాన సృష్టికర్తలని యనమల ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రతీకార రాజకీయాలతో ప్రత్యర్థులను అణచివేసేందుకు ఇలాంటి చర్యలే చేపట్టిందని గుర్తు చేశారు. అధికారం కోల్పోయాక కూడా అదే విధమైన నేర రాజకీయాలను కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై జగన్‌కు ఎప్పుడూ నమ్మకం లేదని, విధ్వంసకర రాజకీయాలకు ఆయనే మూల కారణమని వ్యాఖ్యానించారు. శాసనసభ లోపల, వెలుపల.. సీఎం చంద్రబాబుపై జగన్ అనుచరులు అసభ్యకరమైన భాషను ఉపయోగిస్తున్నారని ÷ర్ అయ్యారు. ప్రజలచే



ఎన్నికోబడిన నాయకుడిగా ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించే ధైర్యం జగన్‌కు లేదని యనమల ఎద్దేవా చేశారు. శాంతిభద్రతలు విఫలమయ్యాయని తప్పుడు ప్రచారం చేస్తూ, బలవంతంగా అధికార పీఠాన్ని చేజిక్కించుకోవాలని జగన్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు యనమల. వైసీపీ వర్గ రాజకీయ ప్రవర్తన.. రాష్టాన్ని మాఫియా కార్యకలాపాలకు కేంద్రంగా మార్చే ప్రమాదముం దన్నారు. జగన్ రాజకీయాల్లోని నీచత్వాన్ని ప్రజలు గమనించాలని యనమల రామకృష్ణుడు సూచించారు.

# వ్యక్తిగత దూషణలు..భౌతిక దాడులు

# రెండు పార్టీలదీ తప్పే..!

## సిట్ నివేదిక తర్వాత వేడెక్కిన రాజకీయం

## పరస్పర విమర్శలు, దాడులకు దిగుతున్న వైనం

## ఇరుపార్టీలదీ తప్పేనంటూ సృజన ట్వీట్.



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**

తిరుమల లడ్డూకు వినియోగించిన నెయ్యి కల్తీ వ్యవహారంపై సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం నివేదిక వెలువడిన తర్వాత రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. ఈ నివేదిక తమ వాదనకే బలం చేకూర్చిందంటూ వైఎస్సార్సీపీ, టీడీపీ నేతలు పరస్పర ఆరోపణలకు దిగుతున్నారు. సిట్ రిపోర్ట్‌లోని అంశాలను తమకు అనుకూలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇరు పక్షాలు ప్రయత్నిస్తున్న తరుణంలో మాటల యుద్ధం కాస్తా వ్యక్తిగత విమర్శలు, దాడుల స్థాయికి చేరుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయిఈ పరిణామాలతో రాజకీయ పోరు పరాకాష్టకు చేరిందన్న చర్చ రాష్ట్రవ్యాప్తంగా సాగుతోంది. ఒకవైపు వైసీపీ ఈ అంశాన్ని ప్రభుత్వ వైఫల్యంగా చిత్రీకరించేందుకు యత్నిస్తుండగా, మరోవైపు టీడీపీ గత పాలనలో జరిగిన తప్పిదాలే ఈ వివాదానికి కారణమంటూ ప్రతివాదం చేస్తోంది. ఈ క్రమంలోనే వైసీపీ ఉద్దేశపూర్వకంగా రాజకీయ ట్రాప్ ఏర్పాటు చేస్తోందని, అందులో పడితే టీడీపీకి ప్రజల్లో అభాసుపాలయ్యే ప్రమాదం ఉందన్న విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. ఇలాంటి ఉద్రిక్త పరిస్థితుల్లో కూటమిలో భాగస్వామిగా ఉన్న బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఇవాళ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారాయి. రాష్ట్రంలో జరుగుతున్న వరుస పరిణామాలు తనను తీవ్రంగా ఆవేదనకు గురి చేస్తున్నాయని ఆయన తెలిపారు. రాజకీయ భేదాలు ఉన్నా కూడా వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా అసభ్యంగా మాట్లాడటం ఏమాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. ప్రజా జీవితంలో ఉన్నవారు మాటల్లో సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని, హద్దులు దాటితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని సుజనా చౌదరి తేల్చిచెప్పారు. అదే సమయంలో వ్యక్తిగత దూషణలు, భౌతిక దాడులకు దిగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ అంశంపై పరోక్షంగా టీడీపీ క్యాడర్‌ను ఉద్దేశిస్తూ చురకలు అంటించినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజా సమస్యలపై చర్చ జరగాలి కానీ వ్యక్తిగత కక్షలు, దాడులతో రాజకీయాలు దిగజారకూడదన్న హెచ్చరికగా సుజనా వ్యాఖ్యలను వారు విశ్లేషిస్తున్నారు. మొత్తంగా తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారం ఇప్పుడు కేవలం దర్యాప్తు అంశంగా కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన అజెండాగా మారింది. ఈ వివాదం ఎటు దారి తీస్తుందో, రాజకీయ పార్టీల వైఖరి ఎలా ఉండబోతుందో అన్న ఉత్కంఠ ప్రజల్లో కొనసాగుతోంది.

# స్థానిక ఎన్నికలు.. ఏడాదిలో జరిగేనా ?

(మొదటి పేజీ (తరువాయి))

సిద్ధమవుతోంది. కాగా దేశవ్యాప్తంగా ఈ నెల 20వ తేదీ తర్వాత జనగణన ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ ఇప్పటికే ప్రకటించబడింది. జనగణన ప్రారంభానికి ముందు స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తిచేయాల్సిన పరిస్థితి ఉంటుంది. ఇదే కారణంతో తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ముందుగానే ప్రకటించి, నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేసి ఈ నెల 11న ఎన్నికలు నిర్వహించనుంది. ఏపీ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. జనగణన పూర్తై, లెక్కలు ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని సమాచారం. జనగణన ప్రక్రియ పూర్తి కావడానికి దాదాపు ఏడాదిన్నర కాలం పట్టే అవకాశం ఉండటంతో, ఈ లెక్కన 2027 ద్వితీయార్థంలో లేదా 2028 ప్రారంభంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశముందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అప్పటి వరకు రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు నిర్వహించే ఛాన్స్ లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం ఎన్నికల ఆలస్యాన్ని పరిపాలనా స్థిరత్వానికి అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేయవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు వైసీపీ ఎన్నికల కోసం వేచిచూడకుండా రాజకీయ ఉద్యమాలు, ప్రజా సమస్యలపై పోరాటాల ద్వారా బలాన్ని పెంచుకునే దిశగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని అంచనా. అయితే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టమైన సంకేతాలు వచ్చే వరకూ గ్రామీణ ప్రాంతాల్లో షరామామూలుగా చర్చలు కొనసాగుతూనే వుండటం జరుగుతుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల తేదీలే రానున్న కాలంలో ఏపీ రాజకీయాలను నిర్ణయించే కీలక అంశంగా మారనున్నాయన్నది అక్షర సత్యం..

# లండన్‌లో మంత్రి నారాయణ పర్యటన



**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**

రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా పలు ప్రాజెక్టులను అధ్యయనం చేసేందుకు గానూ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ బృందం లండన్ చేరుకుంది. ఈ పర్యటనలో భాగంగా అక్కడ పలు కీలక ప్రాజెక్టులను పరిశీలించి, అమరావతిలో అమలు చేయగలిగే ఆధునిక పట్టణ ప్రణాళిక, స్పోర్ట్స్ సిటీ, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ వంటి అంశాలపై నారాయణ బృందం అధ్యయనం చేయనుంది. లండన్ కాలమానం ప్రకారం.. ఉదయం 11:00 గంటలకు లండన్ సిటీ కార్పొరేషన్ ఎ÷-లానింగ్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ గ్విన్ రిచర్డ్స్‌తో మంత్రి సమావేశం కానున్నారు. ఈ భేటీలో అమరావతి అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు, అంతర్జాతీయ సహకార అవకాశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే మధ్యాహ్నం 1:30 గంటలకు బెటర్సీ పవర్ స్టేషన్‌ను నారాయణ బృందం సందర్శించనుంది. అనంతరం థేమ్స్ రివర్ ఫ్రంట్ ప్రాంతాన్ని పరిశీలించనుంది. సాయంత్రం 4:30 గంటలకు లండన్ బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి.. అక్కడి బ్రిడ్జ్, సరౌండింగ్ ఏరియాల అభివృద్ధి, ట్రాన్స్‌పోర్ట్ ఇంటిగ్రేషన్ వంటి అంశాలను అధ్యయనం చేయనుంది. బృందంలో మంత్రి నారాయణతో పాటు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాస్‌లు ఉన్నారు. ఈ పర్యటన ద్వారా అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ఆధునిక ఆలోచనలు, టెక్నాలజీలు సేకరించడమే లక్ష్యమని తెలుస్తోంది. ఈ నెల 2, 3 తేదీల్లో లండన్‌లో.. 4, 5 తేదీల్లో దోహాలో ఈ బృందం పర్యటించనుంది.

# టిడిపి గూండాలకు పోలీసుల రక్షణ

## జోగిరమేష్, అంబటిలపై దాడులు ఏరకమైన ప్రజాస్వామ్యం

## సజ్జల రామక్రిష్ణారెడ్డి..

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**

మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి ఘటనలో టీడీపీ గూండాలకు పోలీసులకు రక్షణగా నిలిచారని వైఎస్సార్‌సీపీ సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదుగంటల పాటు పోలీసుల సమక్షంలో అరాచకం రాజ్యమేలిందని ధ్వజమెత్తారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నంలోని మాజీ మంత్రి జోగి రమేష్ నివాసంపై టీడీపీ గూండాల దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిపై పరామర్శించేందుకు జోగి రమేష్ ఇంటికి సజ్జలతో పాటు ఇతర వైఎస్సార్‌సీపీ నేతలు వెళ్లారు. దాడికి సంబంధిచిన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు. గుంటూరు పోలీసుల సమక్షంలో అంబటి రాంబాబు ఇంటిపై దాడులు చేశారు. గుంటూరులో టీడీపీ గూండాలు ఏం చేశారో రాష్ట్రప్రజలు చూశారు. టీడీపీ గూండాలకు పోలీసులు రక్షణగా ఉన్నారు. అంబటిని కలిసేందుకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులకు యత్నించారు. అంబటి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వెళ్లిన పార్టీ నేతల్ని అడ్డుకున్నారు. మాజీ హోంమంత్రి ఫోన్ చేసినా పోలీసులు స్పందించలేదు. బాధితుడినే పోలీసులు అరెస్టు చేశాను. మా నేతలను ఎస్పీ కార్యాలయంలో ఎదుట గంట సేపు ఎదురు చూయించారు. ప్లాన్



ప్రకారం అంబటి రాంబాబు,జోగి రమేష్ కుటుంబ సభ్యులపై దాడి జరిగింది. టీడీపీ గూండాలను పోలీసులు కంట్రోల్ చేస్తున్నట్లు యాక్ట్ చేశారు. జోగి రమేష్ కుటుంబానికి ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులని సజ్జల ప్రశ్నించారు. బటి,జోగి రమేష్ ఇళ్లపై దాడులు చేసిన గూండాలపై కేసులు పెట్టలేదు. దాడి ఘటనపై పోలీసులు విచారణ చేపట్టలేదు. కూటమి నేతల అరాచకాల్ని ఎదుర్కొంటాం. కూటమి అరాచకాల్ని జాతీయ స్థాయికి తీసుకెళ్తాం. చంద్రబాబు వైఎస్సార్‌సీపీ శ్రేణులు,నేతల్ని బెదిరింపులు, దాడులు చేసి బెదిరించాలని అనుకోవద్దు. అలా అనుకుంటే భ్రమే అవుతుంది'అని వ్యాఖ్యానించారు.

# వైసీపీ గొంతు నొక్కడమే వారి లక్ష్యం

## తనను మట్టుబెట్టాలనే ఇంటిపైకి దాడికి వచ్చారు..

## మాజీ మంత్రి జోగి రమేష్

**విజయవాడ (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**

జోగి రమేష్ గొంతు నొక్కితే వైసీపీ గొంతు నొక్కినట్లు అవుతుందని.. తద్వారా పార్టీ శ్రేణులను భయపెట్టాలని కొందరు చూస్తున్నారని మాజీ మంత్రి జోగి రమేశ్ ఆరోపించారు. ఫేస్‌బుక్‌లో పోస్టులు పెట్టి దాడి చేయించారన్నారు. కొన్ని వందల మంది వచ్చి తన ఇంటిపై దాడి చేశారని జోగి రమేష్ చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే కారణంతో టీడీపీ శ్రేణులు ఇబ్రహీంపట్నంలోని మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటికి నిప్పంటించిన విషయం తెలిసిందే. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ అంశంపై సోమవారం జోగి రమేష్ మీడియాతో మాట్లాడారు. టీడీపీ శ్రేణుల దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడిని ప్రజాస్వామ్యంపై, బడుగు బలహీన వర్గాలపై జరిగిన దాడిగా చూడాలన్నారు. ప్లాన్ ప్రకారమే తన ఇంటిపై దాడి చేశారని ఆరోపించారు. తనపై దాడి చేయాలని, దాడి ముసుగులో తనను మట్టుబెట్టాలనే కుట్ర చేశారంటూ తీవ్ర ఆరోపణలు చేశారాయన. నిజంగా అలాంటి ఆలోచనే లేకపోతే.. ఇంతమందిని పోగుచేసి తన ఇంటిపై దాడి చేయించాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు జోగి. తప్పుడు కేసులతో తనను, తన తమ్ముడిని అరెస్టు చేసి హింసించారన్నారు. తాను తప్పు చేసి ఉంటే ఎలాంటి శిక్షకు అయినా సిద్ధమని జోగి స్పష్టం చేశారు. వైసీపీ జెండా పట్టుకోవడమే తన తప్పా అని ప్రశ్నించారు. అమెరికాలో ఇంజనీరింగ్ చేసి ఇక్కడికి వచ్చిన తన కొడుకును రెండు నెలల్లోనే అరెస్టు చేసి వేధించారని జోగి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడిన తాను అనకూడని మాటలు ఏమైనా అన్నానా అని ప్రశ్నించారు. 'మేం రాజకీయాల్లో ఉండకూడదా?.. ప్రజాస్వామ్యంలో మాట్లాడకూడదా?.. మీ అరాచకాలను ప్రశ్నించడం తప్పా?.. ఏపీలో రాచరిక వ్యవస్థ నడుస్తోంది' అంటూ మాజీ మంత్రి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.



# రాష్ట్రానికి అందనున్న భారీ నిధులు

(మొదటి పేజీ (తరువాయి))

సంస్థలకు 60--40 శాతం నిష్పత్తిలో గ్రాంట్లు కేటాయించగా, ఈ విధానంలో 16వ ఆర్థిక సంఘం కీలక మార్పులు ప్రతిపాదించింది. ఇకపై ఈ నిష్పత్తిని 80--20 శాతాలుగా మార్చాలని, అలాగే గ్రామీణ జనాభాను ప్రధాన ప్రమాణంగా తీసుకొని 90--10 నిష్పత్తిలో నిధులు కేటాయించాలని సూచించింది. ఈ మార్పులు అమలైతే గ్రామీణ ప్రాంతాలు అధికంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు మరింత లాభం చేకూరనుంది. స్థానిక సంస్థలకు వచ్చే నిధుల వినియోగంపై కూడా ఆర్థిక సంఘం కఠిన మార్గదర్శకాలు సూచించింది. మొత్తం నిధుల్లో 50 శాతం తప్పనిసరిగా పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, నీటి నిర్వహణ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించాలని స్పష్టం చేసింది. మిగిలిన 50 శాతంలో రోడ్ల నిర్మాణం, నిర్వహణకు 20 శాతం కంటే ఎక్కువ ఖర్చు చేయరాదని పరిమితి విధించింది. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా నిధులు వినియోగించాలన్నదే ఆర్థిక సంఘం ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. ఇదే సమయంలో విపత్తుల నిర్వహణ కోసం దేశవ్యాప్తంగా రాష్ట్రాలకు రూ.2 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని ఆర్థిక సంఘం కేంద్రానికి సిఫార్సు చేసింది. ఇందులో కేంద్రం వాటాగా రూ.లక్షన్నర కోట్లు ఉండగా, మిగిలిన మొత్తాన్ని రాష్ట్రాలు భరించాల్సి ఉంటుంది. ఈ కేటాయింపుల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు రూ.8,166 కోట్ల నిధులు సిఫార్సు చేసింది. తరచూ తుఫాన్లు, వరదలు, కరువు పరిస్థితులు ఎదుర్కొనే రాష్ట్రంగా ఏపీకి ఈ నిధులు భవిష్యత్తులో కీలక రక్షణగా నిలవనున్నాయి.

# ప్రజాస్వామ్యంపై కూటమి కత్తి

(మొదటి పేజీ (తరువాయి))

ఆరోపించారు. పోలీసులే దగ్గరుండి దాడులు చేయిస్తున్న పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని, ఇది ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకర సంకేతమన్నారు. చంద్రబాబు ఏం చెబితే పోలీసులు అదే చేస్తారా? అని ప్రశ్నించిన బొత్స, దాడులను ప్రోత్సహించి రాష్టానికి అప్రతిష్ట తెచ్చుకోవద్దని హెచ్చరించారు. రాష్ట్రంలో హింసాకాండ జరుగుతుంటే జనసేన, బీజేపీ స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రే స్వయంగా 'తడాఖా చూపిస్తాం' అని వ్యాఖ్యానించడం దురదృష్టకరమని, కేంద్ర మంత్రి హుందాగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు. తాటాకు చప్పుళ్లకు వైఎస్సార్సీపీ బెదరదని స్పష్టం చేసిన బొత్స, రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి దాడిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ఇంటిపై పెట్రోల్ బాంబులు వేసి చంపాలని అనుకుంటున్నారా? అంటూ తీవ్రంగా స్పందించారు. ఈ ప్రభుత్వ పనితీరుపై ప్రజలే ఆలోచించాల్సిన అవసరం ఉందని, పోలీసులు తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించాలని సూచించారు. తప్పులు చేస్తుంటే దేవుడే క్షమించరని హెచ్చరించారు. సంక్షేమాన్ని గాలికొదిలేసి దాడుల రాజకీయాలకు పాల్పడటం దారుణమని విమర్శించారు. సంపద సృష్టి పేరుతో వైజాగ్‌లో ఐదువేల కోట్ల రూపాయల విలువైన భూమిని కొల్లగొట్టారని ఆరోపిస్తూ, రాష్ట్ర సంపదను కాకుండా తన ఇంటి సంపదనే పెంచుకుంటున్నారని కూటమి ప్రభుత్వంపై బొత్స సత్యనారాయణ తీవ్ర విమర్శలు గుప్పించారు.

# ప్రజాగ్రహంతోనే దాడి

(మొదటి పేజీ (తరువాయి))

అర్హత వైసీపీ నేతలకు లేదన్నారు. అంబటి రాంబాబును ప్రతి ఒక్కరూ చీదరించుకుంటున్నారని తెలిపారు. తాము చాలా సంయమనంతో ఉన్నామన్నారు. సభ్య సమాజం సిగ్గుపడేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అశాంతిని నిలపాలన్నదే లక్ష్యంగా జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ కుట్రలను ప్రజలందరూ గమనించాలని మంత్రి కోరారు. పేదల బియ్యం బొక్కేసిన పేర్ని నాని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడంటూ మంత్రి కొల్లు రవీంద్ర ÷ర్ అయ్యారు. సొంత భార్య పేరు మీద వ్యాపారం చేసి ఆమెను కేసులో ఇరికించిన వ్యక్తి పేర్ని నాని అంటూ విమర్శించారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వ్యక్తి జోగి రమేష్ అని అన్నారు. 'నా బీసీలు అంటూ జోగి రమేశ్ మాట్లాడుతుండటం హాస్యాస్పదం. గత వైసీపీ ప్రభుత్వంలో బీసీలమైన మాపై దాడులు, అరెస్టులు జరిగినప్పుడు జోగి రమేశ్ ఏమయ్యారు.. ఏం మేం బీసీలం కాదా' అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య రాకుండా చూస్తున్నామన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్క వైసీపీ నేతపై కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# అన్నీ నేనే మాట్లాడాలా

(మొదటి పేజీ (తరువాయి))

చెబుతున్నాయి. ఈ వ్యవహారంపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో సమగ్ర నివేదిక ఇవ్వాలని నాదెండ్ల మనోహర్‌కు సూచించి పవన్ కళ్యాణ్ వెళ్లిపోయారని తెలుస్తోంది. అంతకుముందు జరిగిన చర్చల్లో తిరుమల లడ్డూకు వాడిన నెయ్యిపై సిట్ నివేదిక అంశాన్ని కూడా పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. లడ్డూ వ్యవహారంపై ఇంత జరుగుతున్నా పార్టీ నుంచి ఒక్కరూ స్పందించకపోవడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని ఎందుకు తిప్పికొట్టడం లేదని ప్రశ్నించిన పవన్, అన్నింటికీ తానే మాట్లాడితే ఎమ్మెల్యేలు, మంత్రులు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యుల అవసరం ఏమిటని నిలదీశారు. వైసీపీ నేతల వ్యాఖ్యలపై అప్రమత్తంగా ఉండాలని, వారి ట్రాప్‌లో పడొద్దని నేతలకు పవన్ కళ్యాణ్ సూచించారు. మిమ్మల్ని, మీ కుటుంబ సభ్యులను ఇష్టమొచ్చినట్టు మాట్లాడే ప్రయత్నాలు జరుగుతాయని హెచ్చరిస్తూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అయితే మీరు మాత్రం సిద్ధాంతపరంగా, సబ్జెక్ట్ పరంగా మాత్రమే మాట్లాడాలని స్పష్టం చేశారు. వ్యక్తిగత వ్యవహారాల్లో నిర్లక్ష్యం పార్టీకి నష్టం కలిగిస్తుందని హెచ్చరిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పవన్ కళ్యాణ్ పార్టీ నేతలకు కఠిన సందేశం ఇచ్చినట్లు సమాచారం.

# ఆర్టీసీలో సంస్కరణలు

(మొదటి పేజీ (తరువాయి))



చేస్తూ ఫ్లీట్‌ను ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్త బస్సులు అందుబాటులోకి వచ్చిన తర్వాత అవసరమైన డ్రైవర్ల నియామకాన్ని చేపడతామని పేర్కొన్నారు. అదే సమయంలో ఆర్టీసీలో పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల సమస్యలను పరిష్కరిస్తామని, ఉద్యోగుల మనోధైర్యం పెంచేలా నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కృష్ణబాబు వెల్లడించారు. పథకం అమలులో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక ఆర్టీసీలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న రెగ్యులర్ డ్రైవర్, కండక్టర్ పోస్టుల భర్తీకి కసరత్తు ప్రారంభమైంది. మొత్తం 7,673 రెగ్యులర్ పోస్టుల భర్తీకి అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు తెలిపారు. ఇందులో 3,673 డ్రైవర్లు, 1,813 కండక్టర్ పోస్టులు ఉన్నాయి. ఆన్ కాల్ డ్రైవర్ల రోజువారీ వేతనాన్ని రూ.800 నుంచి రూ.1,000కు పెంచాలని నిర్ణయించగా, డబుల్ డ్యూటీ చేసే కండక్టర్లకు ఇచ్చే మొత్తాన్ని రూ.900కు పెంచారు. త్వరలోనే సిద్ధమవుతున్న 1,050 ఎలక్ట్రిక్ బస్సులను వీలైనంత త్వరగా సేవల్లోకి తీసుకురావాలని ఆర్టీసీ యాజమాన్యం భావిస్తోంది. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ సేవలు మరింతగా విస్తరించడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చే అవకాశముందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.



స్వర్ణకారులకు రుణపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## స్వర్ణకారులను అభివృద్ధి పథంలో నడిపిస్తాం

**ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ..**

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
తాడిపత్రి పట్టణంలోని స్వర్ణకారులకు అండగా నిలుస్తానని, స్వర్ణకారులను అభివృద్ధి పథంలో నడిపిస్తానని శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మెయిన్‌బజారులోని స్వర్ణకారుల గృహాలకు సంబంధించిన రుణపత్రాలను ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 59 మంది స్వర్ణకారులు స్వగృహాలు నిర్మించుకొనేందుకు సబ్సిడీతో రుణాలను అందజేస్తున్నామన్నారు. ఒక్కో వ్యక్తికి రూ.2,50,000ల 59 మందికి మొత్తం రూ.1,47,50,000 మంజూరు చేయించామని తెలిపారు. స్వర్ణకారుల అభివృద్ధికి పాటుబడుతానని, వారు ఏదైనా మంచి ఆలోచనతో వస్తే, అమలు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్వర్ణకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మునిసిపల్ బడ్జెట్‌పై అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

## మునిసిపల్ బడ్జెట్ సమావేశంపై చర్చ

**ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ..**

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
ఈనెల 4వ తేదీ జరుగనున్న మునిసిపల్ బడ్జెట్ 2026-27 సవావేశానికి సంబంధించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి మునిసిపల్ కమిషనర్ సబ్బి శివరామ క్రిష్ణ, మునిసిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంప్రసాద రెడ్డితో చర్చించారు. తాడిపత్రి మున్సిపాలిటీ బడ్జెట్ కేటాయింపులు ప్రభుత్వ నిబంధనలు ప్రకారము జరిగాయ అని, షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగలు, స్త్రీ, శిశు సంక్షేమానికి నిర్ణీత శాతం కేటాయింపులపై మునిసిపల్ అధికారులను విచారించారు. ముఖ్యంగా తాడిపత్రి పట్టణంలో రాబోవు ఆర్థిక సంవత్సంం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళిక వాటికి తగు కేటాయింపులపై ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి సరఫరా, అభివృద్ధికై అమృత పథకం నిధుల కేటాయింపులు విడుదల గురించి ఆరా తీశారు. భూగర్భ డ్రైనేజ్ పనులకు కేటాయింపులు, నూతన రోడ్లు నిర్మాణమునకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మునిసిపల్ అకౌంట్స్ ఆఫీసర్, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## హోంగార్డు రఫీక్ బాషాను సత్కరించిన జిల్లా ఎస్పీ జగదీష్

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
పదవీ విరమణ పొందిన తాడిపత్రి హోంగార్డు రఫీక్ బాషాను సోమవారం జిల్లా ఎస్పీ జగదీష్ సత్కరించారు. తాడిపత్రి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన హోంగార్డ్ రఫీక్ బాషాకు జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎస్పీ ఛాంబర్లో ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జగదీష్ హోంగార్డ్ రఫీక్ బాషాకి పులహారం వేసి, శాలువాతో సత్కరించి, ఆయన సేవలను ప్రశంసించారు. పోలీస్ శాఖలో ఎన్నో సంవత్సరాల పాటు క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించిన ఆయన సేవలు అభినందనీయమని ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు. రిటైర్మెంట్ అనంతరం హోంగార్డ్ రఫీక్ బాషా శేష జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని జిల్లా ఎస్పీ జగదీష్ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ఎస్ఐ జాఫర్, పోలీస్ అధికారులు, హోంగార్డులు రఫీక్ బాషాకి శుభాకాంక్షలు తెలిపారు.



హోంగార్డ్ రఫీక్ బాషాను సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ జగదీష్



స్వాముల వారి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం

**పామిడి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
పట్టణంలోని శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం శ్రీ ప్రసన్న పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. దేవస్థానం అర్చకులు శ్రీ ప్రసన్న పార్వతీ శ్రీ భోగేశ్వరస్వాముల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవాన్ని చేపట్టారు. కళ్యాణోత్సవానికి తరలివచ్చిన భక్తులు పూజలు నిర్వహించి స్వాముల వారి కృపను పాత్రులవుతూ తీర్థప్రసాదాలను స్వీకరించారు. శ్రీ ప్రసన్న పార్వతీదేవి శ్రీ భోగేశ్వరస్వాములను దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో దేవాలయం కిటకిటలాడింది. అనంతరం భక్తాదులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, శివదీక్ష స్వాములు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ పై సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చదని గుత్తి మండల సిపిఎం నాయకులు కార్యకర్తలు విమర్శించారు. సోమవారం గుత్తి పట్టణ శివారులోని సత్యసాయి వాటర్ సంపు సమీపంలో బడ్జెట్ కి వ్యతిరేకంగా వారు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్ జిల్లా ప్రజలకు మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్ ఈ రోజు పార్లమెంటులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 52 లక్షల కోట్ల బడ్జెట్ లో రాష్ట్రానికి, అనంతపురం జిల్లా కు నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపిందని, డబుల్ ఇంజిన్ సర్కార్ అని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర కూటమి ప్రభుత్వం విఫలమైందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు నిర్మల విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం రూ.33.18 కేంద్ర బడ్జెట్ సుమారు 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఆమోదం పొందింది ఇది ఉమ్మడి జిల్లా స్థాయిలో విద్య, మరియు పాఠశాల-పరిశ్రమలకు ఎలాంటి సహకారం అందించలేదన్నారు.
అనంతపురం జిల్లాకు జిల్లా ప్రజలకు ఉపయోగపడే మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి దేశానికంతటికి 30 వేల కోట్ల రూపాయలు కేటాయించారు. దీనివల్ల అనంతపురం జిల్లాలో నిధుల సమస్యతో ఉపాధి హామీ పనులు నిలిపేసే ప్రమాదం ఉన్నది. మరోవైపున కొత్త పథకానికి 95 వేల కోట్ల రూపాయలు విబిజీ రాంజీ ఇది యంత్రాలకి కాంట్రాక్టర్లకు ఉపయోగపడుతుంది తప్పక ఏమాత్రం ఉపయోగపడదు. అనంతపురం జిల్లాకు నామమాత్రమైన నిధులు వస్తాయి. దీని వల్ల వ్యవసాయ కార్మికులు వలసలు పెరుగుతాయి. కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి నిధులు కేటాయించలేదు. విశాఖ ఉక్కు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా ఒక్క ప్రాజెక్టు కూడా రాష్ట్రానికి ఇవ్వలేదని అన్నారు. మన రాష్ట్రానికి కేంద్రం సహాయం చేస్తున్నదని కూటమి నేతలు రోజూ గొప్పలు చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. ఈ బడ్జెట్‌లో రాష్ట ప్రయోజనాలకు పెద్దగా ఉపయోగపడదని కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపియు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

# కార్మికుల హక్కుల సాధనకు రాజీలేని పోరాటం

**గుత్తి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
గుంతకల్ డివిజన్ పరిధిలోని గుత్తి రైల్వే ఏరియాలో సోమవారం సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో రైల్వే కార్మికులు టి విరామసమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అఖిల భారత కోరికల దినోత్సవం సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే మద్దూర్ యూనియన్ ఏఐఆర్ఎఫ్ఇచ్చిన పిలుపుమేరకు గుత్తి డీజల్ షెడ్డు ఓపెన్ లైన్ బ్రాంచ్ హెడ్ క్వార్టర్స్ బ్రాంచ్ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమశీ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రైల్వేలో రైల్వే కార్మికులపై రోజురోజుకు పని భారం పెరుగుతుందని కార్మికులపై పని భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని సిజి నియామకల్లో జరుగుతున్న జాప్యాన్ని నియంత్రణకు ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని వాడు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఎస్ నారాయణ రామాంజనేయులు రెడ్డి శేఖర్ బాబు, సుధీర్, మనోహర్ వందనాల మంది రైల్వే కార్మికులు పాల్గొన్నారు



కోర్కెల దినోత్సవం సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తున్న సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు, రైల్వే ఉద్యోగులు



కోర్కెల దినోత్సవం సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తున్న సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు, రైల్వే ఉద్యోగులు

# వికసిత భారత్ - జీ రామ్‌జీ ఎంతో ప్రతిష్టాత్మకం

**బిజేపీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పివి ప్రతాపరెడ్డి..**

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టినటువంటి వికసిత భారత్ - జీ రామ్‌జీ ఎంతో ఎంతో ప్రతిష్టాత్మకమైనదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పివి ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రి మండలం సజ్జలదిన్నె గ్రామంలో బీజేపీ మాజీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రంగనాథరెడ్డి ఆధ్వర్యంలో వికసిత భారత్ - జీ రామ్ - జీ, బడ్జెట్ విశ్లేషణ గురించి గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పీవీ ప్రతాపరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా న్యాయవాది పివి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి వర్యులు నిర్మల సీతారామాన్ పార్లమెంటులో 9వ సారి 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ దేశ యువతకు, రైతులకు, పేదలకు, ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన వికసిత భారత్ - జీ రామ్ - జీ అనేది 2025లో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన గ్రామీణ ఉపాధి హామీ చట్టం. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంతో గ్రామీణ కుటుంబాలకు సంవత్సరానికి 125 రోజుల వేతన ఉపాధికి హామీ ఇస్తుందని, ఎంతో ప్రతిష్టాత్మకమైనదని, ఈ పథకం ద్వారా గ్రామాలలో ఉన్నటువంటి ఉపాధి హామీ శ్రామికులకు, రైతుకూలీలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ముఖ్యంగా ఈ పథకం ద్వారా గ్రామాలలో మౌలిక వసతులు కల్పించుకోవచ్చని తెలిపారు. గ్రామీణ మౌలిక సదుపాయాలు, జల భద్రత, జీవనోపాధి కల్పనపై దృష్టి సారించవచ్చునని తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ, బోగస్ రికార్డులను నిరోధించడానికి డిజిటల్ వ్యవస్థలను ఉపయోగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తాడిపత్రి రూరల్ అధ్యక్షులు శేషానంద రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కేశవరెడ్డి, రాజగోపాల్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాది పివి ప్రతాపరెడ్డి



ల సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

# విష జ్వరాలపై ప్రజలకు అవగాహన

**మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు..**

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
జిల్లా మలేరియా అధికారి డి.ఓబులు ఆదేశాల మేరకు సోమవారం తాడిపత్రి రూరల్‌లోని చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లావణ్య. డాక్టర్ కేశవానంద ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు విష జ్వరాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. ముందుగా ల్యాబ్‌ను తనిఖీ చేశారు. రికార్డులు సక్రమంగా నమోదు చేయాలని ల్యాబ్ టెక్నీషియన్ నాగజ్యోతికి సూచించారు. జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గునియా రక్తపరీక్షలు నిర్వహించాలని తెలిపారు. గర్భవతులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ,డ్రై డే ఫ్రైడే గురించి వివరించారు. 12 వారాల లోపే గర్భవతులు పేరు నమోదు చేసుకోవాలని సిహెచ్‌ఓ హేమలత అన్నారు. ప్రతినెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. కాన్పులకు 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలన్నారు. గర్భవతులు తప్పక పోషిక విలువలు గల ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ లక్ష్మన్న, మేల్ సూపర్వైజర్ ఎంపీ నారాయణ, చుక్కలూరు ఏఎన్ఎం సాయి లీల, మరియమ్మ ,ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



గర్భవతులకు ఆరోగ్యం, జ్వరాలపై అవగాహన కలిగిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు



చుక్కలూరు ల్యాబ్‌లో రికార్డులను పరిశీలిస్తున్న మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు

## ప్రత్యేక అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

**తాడిపత్రి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
పెన్నానది పరివాహక ప్రాంతంలో శ్రీ రామచంద్రునిచే ప్రతిష్ట గావించిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో మాఘ మాసం రెండవ సోమవారం పునస్కరించుకొని స్వామి వారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. మాఘ మాసం సందర్భంగా శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామికి అభిషేకాలు గావించి, బిల్వార్చన, విశేష పూజా కార్యక్రమాలను అర్చకులు అత్యంత భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి మహా మంగళహారతి ఇచ్చారు. భక్తులు భారీగా తరలివచ్చి శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు.



విశేష అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

## 6న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
యాడికి మండల కేంద్రంలో ఈనెల 6వ తేదీ భారత రాజ్యాంగ నిర్మాత డా"బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఉంటుందని మండల అంబేద్కర్ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు ఈ కార్యక్రమానికి యాడికి మండల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బాల రమేష్ బాబుని యాడికి మండల అంబేద్కర్ నిర్వహణ కమిటీ సభ్యులు ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో పండు శ్రీరాములు రంగస్వామి(జూ౩) జయరాముడు సుబ్బరాయుడు సీలప్ప తదితరులు పాల్గొన్నారు..



వైసిపి నాయకుడు బాల రమేష్ బాబును ఆహ్వానిస్తున్న అంబేద్కర్ నిర్వహణ కమిటీ సభ్యులు

## అమ్మవారి జాతరలో అపశృతి

**రథచక్రాల కింద పడి భక్తుడు మృతి..**

**డి హీరోహాల్ (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
మండలానికి సరిహద్దుల్లో ఉన్న కర్ణాటక ప్రాంతమైన డి. అంతాపురం గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన జాతరలో విషాదం చోటుచేసుకుంది. బళ్లారి జిల్లా పరిధిలోని సండూరు తాలూకా డి అంతాపురం గ్రామంలో జరుగుతున్న మలేమ్మ గ్రామ దేవత అమ్మవారి జాతరకు డి హిరేహాల్ మండలం వసగుడ్డ గ్రామానికి చెందిన కురుబ సతీష్ (35) కుటుంబ సభ్యులతో వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. అమ్మవారి రథోత్సవం వస్తున్న సమయంలో కురుబ సతీష్ దర్శనం కోసం అమ్మవారి తేరు వద్దకు వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. అమ్మవారి జాతరలో భక్తులు వేలాదిమంది తరలి రావడంతో ఆ ప్రాంతమంతా నిండిపోయింది. ఈ నేపథ్యంలో అమ్మవారి తేరు వస్తున్న సమయంలో భక్తులు దర్శనం కోసం ఒక్కసారిగా అమ్మవారి తీరు వద్దకు రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో తేరు దగ్గం భక్తులు తోసుకొని రావడంతో అదుపుతప్పి కురుబ సతీష్ రథచక్రాల కింద పడిపోయాడని బంధువులు తెలిపారు. ఆ సమయంలో పోలీసులు కూడా అదుపు చేయలేకపోయినట్లు దర్శనం కోసం వెళ్ళిన భక్తులు తెలిపారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన కురుబ సతీష్‌ను చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు బంధువులు తెలిపారు. చికిత్స పొందుతూ కురుబ సతీష్ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సతీష్ పార్థివ దేహాన్ని తన స్వగ్రామమైన హోసగుడ్డం గ్రామానికి తరలిస్తున్నట్లు బంధువులు తెలిపారు.



మృతుడు కురుబ సతీష్ ఫైల్ ఫోటో



రమాదేవికి ఒన్ -బి అందిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

# రెవెన్యూ క్లినిక్‌లో సమస్యకు పరిష్కారం

### రైతు కె.రమాదేవి..

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ క్లినిక్‌లో భాగంగా రొళ్ళ మండలం తూబినకుంట రెవెన్యూ గ్రామ పొలానికి చెందిన ఆర్.రమాదేవికి చెందిన సమస్య పరిష్కారమైంది. 1బి రిప్లేస్మెంట్‌కు రమాదేవి దరఖాస్తు చేసుకోగా సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ లో మహిళా రైతు ఆర్.రమాదేవి వన్.బి రీప్లేస్మెంట్ ను పరిష్కరించి ఆమెకు సత్యసాయి జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ లో జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా పరిష్కరించిన వన్.బి ని రైతు ఆర్.రమాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షేక్షావలి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ గిరియప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ, వైస్ ఎంపీపీ పదవులు ఎవరిని వరించేనో

### రేపే ఎంపీపీ వైస్ ఎంపీపీ ఎన్నికలు ..

**రొళ్ల (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ వైస్ ఎంపీపీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో ఎంపీపీ, వైస్ ఎంపీపీ లు పదవులు ఎవరిని వరిస్తాయో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అక్టోబర్ 29న ఎంపీపీ వైస్ ఎంపీపీల పదవులకు అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గిన విషయం తెలిసిందే. మండల వ్యాప్తంగా పదకొండు మంది ఎంపీటీసీలు ఉండగా ప్రస్తుతం ఎంపీపీ ఎన్నికకు వైస్ ఎంపీపీ ఎన్నికకు ఆరు మంది ఎంపీటీసీలు ఉంటే సరిపోతుంది. అవిశ్వాస తీర్మానం పెట్టిన ఎనిమిది మంది ఎంపీటీసీలు ఎంపీపీ ఇద్దరు వైస్ ఎంపీపీ లను ఎన్నుకొనున్నారు. ఎంపీపీ పదవికి తీవ్రమైన పోటీ నెలకొంది. ఎంపీపీ పదవి మహిళ రిజర్వేషన్ కావడంతోరోళ్ల -1 ఎంపీటీసీ సౌమ్య, హులికుంట ఎంపీటీసీ సుమ,బిజి హళ్లి ఎంపీటీసీ విశాలాక్షి లు పోటీ లో ఉన్నారు.వైస్ ఎంపీపీ ల స్థానం నుంచి ఒకరు మహిళా, మరొకరు పురుషులు ఎన్నిక కావాల్సి ఉంది.మంగళవారం జడ్పీటీసీ 8 మంది ఎంపీటీసీ లతో సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను సేకరించి ఎంపీపీ వైస్ ఎంపీపీ లు ఎవరినేది చర్చించనున్నట్లు తెలిసింది. ఎంపీటీసీ ఎన్నికలకు కేవలం 7 నెలలు మాత్రమే ఉంది.



# దేశీ విత్తనాలకు ప్రత్యేక మద్దతు ధర కల్పించాలి

### మాజీ మంత్రి ఎన్. రఘువీరారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 :**
దేశీ, సహజ విత్తనాలతో పండించే వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వాలు ప్రత్యేక కనీస మద్దతు ధర (మీస్రా) కల్పించి, ప్రకృతి వ్యవసాయాన్ని పెద్దపీట వేయాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి ఎన్. రఘువీరారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో దేశీ విత్తనాలపై జరిగిన వర్క్ షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'విత్తన పండుగ' పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలో ఒక 'విత్తన గ్రామాన్ని' అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశీ విత్తనాల పరిరక్షణలో సీజీఆర్ వంటి పౌర సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని, ప్రభుత్వాలే చొరవ తీసుకొని ఇలాంటి సంస్థలను ప్రోత్సహించాలని కోరారు. రసాయన రహిత వ్యవసాయం ద్వారానే ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతునేస్తం వెంకటేశ్వరరావు, దొంతి నర్సింహారెడ్డి, కృష్ణప్రసాద్ (సహజ సమృద్ధ), లక్ష్మమ్మ (డీడీఎస్), లీలారెడ్డి, లక్ష్మారెడ్డి (సీజీఆర్) మరియు సమాచార చట్టం మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.10.51 లక్షల విరాళం

**తిరుమల, ఫిబ్రవరి 2:**
హైదరాబాద్‌కు చెందిన సాయి సిద్ధార్థ్ ఎంటర్ప్రైజర్స్ సంస్థ సోమవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ. 10.51 లక్షలు విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడుకు విరాళం డీడీ ని అందజేశారు.




# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

### వికలాంగులు, వృద్ధుల సమస్యలకు తొలి ప్రాధాన్యత..
### పీజీఆర్ఎస్‌లో 130 ఫిర్యాదులు స్వీకరణ..
### జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్..

**పుట్టపర్తి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
శ్రీ సత్య సాయి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి 130 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుపై పోలీసులు అత్యంత వేగంగా స్పందించాలని, ముఖ్యంగా వికలాంగులు, వృద్ధుల సమస్యలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన అర్జీలను ఎలాంటి జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. పుట్టపర్తిలోని



దివ్యాంగురాలి వద్దకే వెళ్లి అర్జీని స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్



ప్రజా సమస్యల వేదికలో ఫిర్యాదుదారుడి సమస్య వింటున్న జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్

జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నడవలేని వికలాంగుల వద్దకే వెళ్లి స్వయంగా వారి సమస్యను విని, తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ వేదికలో కుటుంబ కలహాలు, భూ తగాదాలు, భార్యాభర్తల మధ్య వివాదాలు, సైబర్ నేరాలు, చీటీ మోసాలు తదితర సమస్యలపై బాధితులు తమ విన్నపాలను తెలియజేశారు. అందిన ఫిర్యాదులపై వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు.

న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చే సామాన్యుడికి భరోసా కల్పించాలని, చట్టపరిధిలో విచారణ పూర్తి చేసి తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను వెంటనే జిల్లా పోలీస్ కార్యాలయానికి పంపాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఇందిర, ఎస్‌బీ సీఐ వెంకటేశ్వర్లు, డీటీఆర్‌బీ సీఐ లక్ష్మీకాంత్ రెడ్డి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనకు శ్రీకారం

### సత్యసాయి జిల్లాలో బాల్యవివాహ విముక్తి రథయాత్ర ప్రారంభం...
### జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్..

**పుట్టపర్తి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
శ్రీ సత్య సాయి జిల్లాలో బాల్యవివాహ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కీలక అడుగు పడింది. రెడ్స్ సంస్థ, శక్తి టీం ఆధ్వర్యంలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సహకారంతో నిర్వహించిన బాల్యవివాహ విముక్తి రథయాత్రను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలపై ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సమాజంలో చైతన్యం పెరిగి, బాల్యవివాహాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. చిన్న వయసులో జరిగే వివాహాల వల్ల బాలికల భవిష్యత్, ఆరోగ్యం, విద్యపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రెడ్స్ డైరెక్టర్ భానుజా మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టాలనే సంకల్పంతో శ్రీ సత్యసాయి జిల్లాలోని



బాల్య వివాహ విముక్తి రథయాత్రను ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

పుట్టపర్తి, కదిరి డివిజన్లలో రథయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన బాల్యవివాహాల దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, రెడ్స్ సిబ్బంది అనిత, ఎల్లప్ప పాల్గొన్నారు.

# పార్టీకి కార్యకర్తలే ప్రాణం..

### గ్రామస్థాయిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణ..
### సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలక్కప్ప..

**హిందూపురం (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
గ్రామస్థాయిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామ కమిటీల ఏర్పాటు కొనసాగుతోందని మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలక్కప్ప స్పష్టం చేశారు. కార్యకర్తలే పార్టీకి ప్రాణమని, కష్టకాలంలో పార్టీతో నిలిచిన ప్రతి కార్యకర్తకు జగనన్న 2.0లో అత్యంత గౌరవం దక్కుతుందని తెలిపారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వజ్ర భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూపురంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సంస్థాగత సమావేశంలో ఈరలక్కప్ప పాల్గొని మాట్లాడారు. గ్రామస్థాయిలో నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహిస్తామని, గ్రామ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని ఎప్పటికీ విస్మరించబోమని, రాబోయే రోజుల్లో వారికి పెద్దపీట వేస్తామని వెల్లడించారు.

జగనన్న ప్రభుత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తామని ఈరలక్కప్ప హెచ్చరించారు. ప్రస్తుతం గ్రామాల్లో ఎక్కడా అభివృద్ధి ఊసే కనిపించడం లేదని, కూటమి పాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. చంద్రబాబు నాయుడుకు నిజాన్ని అబద్ధంగా, అబద్ధాన్ని నిజంగా చిత్రించే నైపుణ్యం తప్ప మరేదీ లేదని విమర్శించారు. అసహ్యం అనే భావననే జయించిన వ్యక్తిగా ప్రజలు ఆయనను చూస్తున్నారని వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి 17 ప్రైవేట్ మెడికల్ కళాశాలలు తీసుకువస్తే, వాటిని అమ్ముకుంటున్నారన్న విషయం సామాన్య ప్రజలకు స్పష్టంగా అర్థమైందని చెప్పారు. 19 నెలల చంద్రబాబు



మాట్లాడుతున్న మడకశిర నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ ఈరలక్కప్ప

పాలనను చూసి ప్రజలు ఈసడించుకుంటున్నారని తెలిపారు. జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయడమే కాకుండా అనేక వినూత్న సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. నేడు వృద్ధాప్య పెన్షన్ పంపిణీ తప్ప మరే సంక్షేమ పథకం అమలయ్యే పరిస్థితి లేదని విమర్శించారు. గతంలో వాలంటీర్లు అందించిన పెన్షన్లు ఇప్పుడు గ్రామాల్లో తిరిగే అనామకులు పంపిణీ చేయడంపై లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, చల్ల మధుసూదన్ రెడ్డి, జీను మహేష్ కుమార్, నియోజకవర్గ పరిశీలకులు రఘునాథ్ రెడ్డి, హిందూపురం సమన్వయకర్త దీపికా వేణు, మడకశిర నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, ఐదు మండలాల కన్వీనర్లు, మండల పరిశీలకులు, పంచాయతీ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

# చింతఫల సహాయం వేలంపాట

**అమరాపురం (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
మండల పరిధిలో తముడేపల్లి గ్రామం పంచాయతీ కార్యాలయంలో సోమవారం చింతఫల సహాయం వేలంపాట కార్యదర్శి యోగానంద, ఉషశ్రీ సర్పంచ్ సదానంద గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవగానపల్లి చింతతోపును లక్ష పది వేల రూపాయలకు భీమన్న వేలం పాడి దక్కించుకున్నారు. గొడనకుంట చింతతోపు వేలం పాట 20 వేల రూపాయలతో రామన్న దక్కించుకున్నారు. మొత్తం లక్ష 30 వేల రూపాయలతో పంచాయితీకి ఆదాయం వచ్చినట్లు కార్యదర్శి యోగానంద , ఉష శ్రీ సర్పంచ్ సదానంద గౌడ తెలిపారు.



వేలంపాట దక్కించుకున్న భీమన్న, రామన్న



చింతఫల వేలంపాట నిర్వహిస్తున్న సర్పంచ్ సదానంద గౌడ, కార్యదర్శి యోగానంద, ఉషాశ్రీ. చింతతోపు వేలం పాటకు వచ్చిన



అంబటి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న దృశ్యం

# అంబటి రాంబాబు దిష్టిబొమ్మ దగ్ధం

**గుడిబండ, ( తెలుగోడు) ఫిబ్రవరి 2.**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి నాయకుడు అంబటి రాంబాబు దిష్టిబొమ్మను గుడిబండలో సోమవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ లక్ష్మీ నర్సప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి వైపు నడుస్తుంటే వైసీపీ నాయకులు మాత్రం ప్రభుత్వంపై బురద జల్లడం నాయకుల పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం ఇలాంటి నీచ సంస్కృతికి పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి నాయకుల ప్రవర్తన నచ్చక ప్రజలు ఆ పార్టీకి 11 సీట్లకే పరిమితి ఇచ్చిన ఆ నాయకులకు మాత్రం సిగ్గు శరం లేదన్నారు. ఇప్పటికైనా తమ ప్రవర్తనను మానుకోవాలని లేకపోతే తగిన సమయంలో ప్రజలే గుణపాఠం నేర్పుతారని పేర్కొన్నారు. రాజకీయమంటే హుందాతనంగా ఉండాలి గాని వ్యక్తిగత కక్షలు విమర్శలు వంటివి ఉండకూడదని అయితే వైసీపీ పార్టీ నాయకులకు మాత్రం విష సంస్కృతికి దారితీస్తున్నారని అలాంటి వారికి తగిన గుణపాఠం నేర్పాలని తెలిపారు. ఇది కేవలం కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో చేసిన కల్తీ లడ్డు విషయంపై ప్రజలను పక్కదారి పట్టించాలని ఉద్దేశంతో ఇలాంటి రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని పేర్కొన్నారు. అలాగే నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక పలువురు వైసిపి నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కేవలం అవినీతి అక్రమాల తప్ప ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీరశైవ లింగాయత్ సాధికార అధ్యక్షుడు దుర్గేష్ నాయకులు శివకుమార్, జయరాం, రవి శంకర్ స్వామి, భీమ్ రాజు, ప్రకాష్, మైనార్టీ నాయకుడు షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రాత్రి 11 బోర్ల కేబుల్ వైర్లు చోరీ

**అగళి,తెలుగోడు ఫిబ్రవరి 2 :**
మండలంలోని మధుడి గ్రామంలో ఆదివారం ఒకేరోజు రాత్రి 11 మంది రైతులకు చెందిన బోరుబావులకు అమర్చిన కేబుల్ వైర్లను చోరీకి గురైనట్లు బాధిత రైతులు వాపోతున్నారు. సర్పంచ్ శివకుమార్ కు సంబంధించిన బోర్ బావికి అమర్చిన వంద మీటర్లు కేబుల్, దేవరాజ్ అనే రైతుకు చెందిన ఇరవై మీటర్లు, పూజారి రంగనాథప్ప కు చెందిన 30 మీటర్లు, శ్రీనాథ్ అనే రైతుకు చెందిన 60 మీటర్లు, మహేష్ అనే రైతుకు చెందిన 80 మీటర్లు, గిరీష్ స్వామికి చెందిన 180 మీటర్లు, సత్యనారాయణకు చెందిన 80 మీటర్లు, రవిశంకర్ ఆరాధ్య కు చెందిన పది మీటర్లు, మాజీ ఎంపీపీ నరసింహయ్యకు చెందిన 15 మీటర్లు, గోవిందప్ప కు చెందిన పది మీటర్లు, కరి దాసనపల్లి పంచాయతీకి చెందిన బోర్ బావికి సంభందించిన ఐదు మీటర్లు, చోరి చేసినట్లు బాధిత రైతులు వాపోతున్నారు. ఇటీవల కాలంలో బోర్ బావులకు అమర్చిన కేబుల్ వైర్లు చోరీ చేయడమే లక్ష్యంగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనాలు చేస్తున్నారు.





బోర్ల కేబుల్ కత్తిరించి ఎత్తుకెళ్లిన దృశ్యం

# 4న మెగా జాబ్ మేళా

**రాయచోటి, ఫిబ్రవరి 2:**
రాష్ట్ర ప్రభుత్వం ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా, రాయచోటిలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ వేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి దాసరి నాగార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగమేళలో పలు కంపనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. ఆసక్తి, ఉన్న యువతీ యువకులు ఈ క్రింది ఉద్యోగ మెళను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# శాశ్వత అనుభూతి...

ప్రకృతి ఒడిలో
సూర్యుడి తొలి కిరణం నేలపై తాకినట్టే
నీ చూపు నా హృదయాన్ని
మెల్లగా మేల్కొలిపింది.

వినీల ఆకాశంలో
నీ చిరునవ్వు ఒక వెలుగు గీతగా
నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ విరిసింది.

గాలికి ఈ రోజు కొత్త పరిమళం వచ్చింది,
అది నీ శ్వాస తాకిన గాలే అనిపించింది.

ఆకులు ఆకుల మధ్య చర్చించుకుంటున్నాయి,
"ఇదే ప్రేమేమో" అన్నట్టుగా
మెల్లగా శబ్దం చేస్తూ నన్ను ఆశ్చర్యపరిచాయి.

నదీ ప్రవాహం
నీ జుట్టు జారే రీతిని అనుకరిస్తూ,
తీరాన్ని ముద్దాడినట్టు
నా మనసుని తాకి వెనక్కి వెళ్లిపోయింది.

అలల మధ్య
నీ పేరు పలికిన ప్రతిధ్వని
నా లోపలే మ్రోగుతూ నిలిచిపోయింది.

పర్వతాలు నిలిచాయి
కాలానికి ఎదురు నిలబడ్డ సాక్షుల్లా,
నీతో గడిచే ప్రతి క్షణం
అలాగే శాశ్వతమవ్వాలని
వాటిని చూసి నేను కోరుకున్నాను.

పువ్వులు పూశాయి
కేవలం రంగుల కోసం కాదు,
నీ కళ్లలో మెరుపు
పుట్టించాలన్న ఆశతో..

తేనెటీగల గానం
నీ నవ్వుకి సరితూగలేక
నెమ్మదిగా నిశ్శబ్దమైంది...

సాయంత్రపు సంధ్య
నీ చెయ్యి నా చేతిలో ఉన్న వేళ
ఆకాశాన్ని ఎరుపెక్కించింది..

చంద్రుడు వచ్చాడు
మన మాటలు వినేందుకు
నిశ్శబ్ద సాక్షిగా...

నక్షత్రాలు ఒక్కొక్కటిగా వెలిగాయి,
మన కలలకు దీపాల్లా.
ఈ విశ్వం అంతా
ఆ క్షణంలో
మనిద్దరి మధ్యే ఇమిడిపోయింది...

ప్రకృతి ఒడిలో
నువ్వు నా పక్కన ఉన్నంత వరకూ
ప్రేమ అనేది
కేవలం మాట కాదు,
కాలం ఆగిపోయినట్టు
హృదయం నిండా పరుచుకునే
శాశ్వత అనుభూతి...



– రేవతి ఎంఎస్,
లెక్చరర్, బెంగుళూరు.


పొలాల్లో మట్టి నమూనాలు సేకరిస్తున్న దృశ్యం

# రైతుల పొలాల్లో మట్టి నమూనాల సేకరణ

**కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ పథకంలో భాగంగా కోసిగి మండలంలో1228 మట్టి నమూనాలు సేకరించవలసి ఉందని దీనికోసం కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్ సిబ్బంది మరియు గ్రామ వ్యవసాయ సిబ్బంది అందరూ కృషి చేయాలని మండల వ్యవసాయ అధికారి ఎం.వరప్రసాద్ తెలిపారు. మట్టి నమూనాల సేకరణ కోసం కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్ సిబ్బందితో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలనుకునే రైతుల పొలాలలో మట్టి నమూనాలు సేకరించడం జరుగుతుందని ఇందుకు రైతులందరూ సహకరించాలని కోరారు. అలాగే రైతులు ఏ పి ఏఐ ఏం ఎస్ అప్లికేషన్ వినియోగించి స్వయంగా పంట నమోదు చేసుకోవచ్చని ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. రబీ సీజన్లో పంటలు వేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని పత్రికా ప్రకటన ద్వారా ఆయన కోరడం జరిగింది

# మార్మోగిన పంచాక్షరి నామస్మరణ

***1,16,640 సార్లు 'ఓం నమో శివాయ' జపం ..***

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
పెద్దకడబూరు గ్రామంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం సోమవారం భక్తిశ్రద్ధలతో పులకించిపోయింది. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివదీక్ష బూనిన నాగరాజు స్వామి ఆలయంలో ఉదయం 6.25 గంటల నుంచి రాత్రి 7.45 గంటల వరకు 'ఓం నమో శివాయ' పంచాక్షరి మంత్రాన్ని 1,16,640 సార్లు రుద్రాక్ష మాల తిప్పి జపించారు. ఈ మహా మంత్ర జప కార్యక్రమాన్ని నాగరాజు స్వామి శివ స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు ఏకాగ్రతతో మంత్రోచ్చారణలో పాల్గొనగా, పంచాక్షరి నామ ధ్వనితో ఆలయ ఆవరణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. మహా శివరాత్రి సందర్భంగా పలువురు భక్తులు శివదీక్ష స్వీకరించగా, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తుల కిక్కిరిసిన హాజరుతో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం శివనామ స్మరణతో శోభిల్లింది.


*1,16,640 సార్లు ఓం నమో శివాయ పంచాక్షరి మంత్రం జపించిన నాగరాజు స్వామి*

# విద్య, ఉద్యోగులు, రాష్ట్రాలపై నిర్లక్ష్యం

*కేంద్ర బడ్జెట్‌పై యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కౌలన్న..*

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడంతోపాటు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులు, రాష్ట్రాల ప్రయోజనాలను విస్మరించిందని యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా కార్యదర్శి కౌలన్న ఆరోపించారు. సోమవారం పెద్దకడబూరులో ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం – 2020 ప్రకారం స్థూల జాతీయోత్పత్తిలో 6 శాతం నిధులు విద్యకు కేటాయించాల్సి ఉండగా, కేవలం 0.38 శాతం మాత్రమే కేటాయించడం విద్యాభివృద్ధిపై కేంద్రానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. దీనివల్ల ప్రభుత్వ విద్య వ్యవస్థ మరింత బలహీనపడే ప్రమాదం ఉందని తెలిపారు. ఆదాయ పన్ను విషయంలో ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజలు భారీగా ఆశలు పెట్టుకున్నప్పటికీ, స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.1.5 లక్షల వరకు పెంచకపోవడం నిరాశ కలిగించిందన్నారు. గత సంవత్సరం అమల్లో ఉన్న పన్ను స్లాబులనే కొనసాగించడం ఉద్యోగులపై భారం మోపినట్లేనని వ్యాఖ్యానించారు. పాత పన్ను విధానంలో సెక్షన్ 80 సి కింద ఇప్పటికీ రూ.1.5 లక్షల వరకే పొదుపుకు అవకాశం ఉండగా, గత అనేక సంవత్సరాలుగా ఈ పరిమితిని పెంచకపోవడం అన్యాయమన్నారు. అలాగే గత మూడు సంవత్సరాలుగా పాత పన్ను విధానాన్ని కొనసాగిస్తున్న వారికి ఎటువంటి ప్రోత్సాహకాలు ఇవ్వకపోవడం ఆందోళనకరమన్నారు.



కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాలు కోరుతున్నప్పటికీ, ఈ అంశాన్ని బడ్జెట్‌లో పూర్తిగా విస్మరించారని తెలిపారు. ఇది రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. రాష్ట్ర విభజనతో ఆర్థికంగా వెనుకబడిన ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం మరోసారి అన్యాయం చేసిందన్నారు. గత ఏడాది బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు కేటాయించగా, ఈసారి కేవలం రూ.3,320 కోట్లు మాత్రమే కేటాయించడం రాష్ట్రాభివృద్ధికి ఆటంకంగా మారుతుందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం, విశాఖ ఉక్కు పరిశ్రమకు నిధులు మరిచిపోవడం బాధాకరమన్నారు. మొత్తంగా ఈ బడ్జెట్ విద్యారంగం, ఉద్యోగులు, రాష్ట్రాల అభివృద్ధికి విరుద్ధంగా ఉందని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కౌలన్న స్పష్టం చేశారు.

# కల్లుకుంటలో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన నరవ..

**పెద్దకడబూరు (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన వైసీపీ కార్యకర్తలు ఉరుకుందప్ప, జాను, అల్లప్ప, ఈరన్న, లక్ష్మన్న, ప్రభు, శేఖర్, మల్లికార్జున, మారెమ్మ, నల్లన్న, రఘు, అబ్రహం సోమవారం టీడీపీలో చేరారు. సోమవారం పెద్దకడబూరులో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్వగృహంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా పాలన నచ్చి టీడీపీలో చేరామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయానికి సైనికునిలా పని చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ తలారి మీ సేవ ఆంజనేయులు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, సాగునీటి సంఘం అధ్యక్షులు అలింగప్ప, టీడీపీ గ్రామ అధ్యక్షులు దాసప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

# ఉపాధిని దెబ్బతీసే కొత్త చట్టాన్ని వ్యతిరేకించండి

## గ్రామీణ ఉపాధి హామీ పాత చట్టాన్ని పునరుద్ధరించండి సిపిఎం డిమాండ్ ..

**కోసిగి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
ఉపాధిని దెబ్బతీసే కొత్త చట్టం వికసిద్భారత్ జి రామ్ జి పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత చట్టం ను పునరుద్ధరించాలని సిపిఎం కోసిగి మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం కామన్ దొడ్డి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను సిపిఎం మండల నాయకులు రాముడు వీరేశులు పరిశీలించారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు పేద రైతులకు ఇతర వృత్తిదారులకు పని కల్పించి వలసలు తగ్గించడానికి తోడ్పడిన 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం రద్దుచేసి దాని స్థానంలో వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని తీసుకొచ్చిందని ఈ పథకం గతంలో కేంద్రం 90 శాతం నిధులు రాష్ట్రం 10 శాతం నిధులు విడుదల చేసేదిగా ఉండేదని ప్రస్తుత పథకం కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం గా ఉండడం వల్ల ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం జరుగుతుందని వారు అన్నారు. పనులు తగ్గి వలసలు పెరుగుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు .గత చట్టంలోని సారాన్ని మొత్తం తీసేసి సారం లేని చట్టాన్ని తీసుకొచ్చిందని వారు విమర్శించారు .ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి వికసిత్ భారత్ రాంజీ పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి పునరుద్ధరించాలని ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు రోజు 600 వేతనం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .వికసిత్ భారత్ జి రాంజీ పథకానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 12వ తేదీన జరుగు దేశవ్యాపిత సమ్మె గ్రామీణ బందులో ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

# 7న కలుగొట్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

**ఎమ్మిగనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో ఈనెల 7న రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ మేరకు సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి , ఎస్పీ విక్రాంత్ పాటిల్ జాయింట్ కలెక్టర్ నూరుల్ , శాసనసభ్యులు డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. సోమవారం కలుగొట్ల గ్రామంలో కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్గారు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి సమీక్షించారు. హెలిప్యాడ్, ప్రజా వేదిక, రైతులతో ముఖాముఖి కార్యక్రమాల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తేదీన కలుగొట్ల గ్రామంలో నిర్వహించనున్న పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా వేదిక కార్యక్రమం, రైతుల పొలాల పరిశీలన, తదితర కార్యక్రమాలు జరగనున్నాయని, కార్యక్రమాలన్నీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, డిఎంహెచ్వో భాస్కర్, ఆర్ అండ్ బి ఎస్.ఇ. మహేశ్వర్ రెడ్డి, డి పి ఓ భాస్కర్, డిఎస్ఓ రాజా రఘువీర్, ఏడీ సర్వే మణికన్నన్, జేడీ అగ్రికల్చర్ వరలక్ష్మి, తహసీల్దార్ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


శాసనసభ్యులు డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డిలో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి , ఎస్పీ విక్రాంత్ పాటిల్


శాసనసభ్యులు డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డిలో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి , ఎస్పీ విక్రాంత్ పాటిల్


కలుగొట్ల గ్రామంలో సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి , ఎస్పీ విక్రాంత్ పాటిల్ జాయింట్ కలెక్టర్ నూరుల్ , శాసనసభ్యులు డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు గుడిసె కృష్ణమ్మ


నిరసన తెలుపుతున్న బహుజన సమాజ్ పార్టీ నాయకులు

# దళిత నేత రమేష్ హంతకులను కఠినంగా శిక్షించాలి

*బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ ..*

**ఎమ్మిగనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
బహుజన బిడ్డ, దళితుల ఆత్మబంధువు, రాజకీయంగా ఎదుగుతున్న బందిమడుగుల రమేష్‌పై దాడి చేసిన వారిని, మరణానికి కారకులైన వారిని చట్ట పరిధిలో కఠినంగా శిక్షించాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ కోరారు. రెండు తెలుగు రాష్ట్రాలలో దళిత బహుజనులపై రాజకీయంగా ఎదుగుతున్నటువంటి వారిని పసిగట్టి దాడులు చేయిస్తున్నారన్నారు. కమ్మ కాపు రెడ్డి వెలమల కనసన్నల్లో పోలీసు యంత్రాంగం పనిచేస్తున్నదని అన్నారు. ఎల్లవేళలా బొందిమడుగుల రమేష్ కుటుంబానికి అండగా బహుజన సమాజ్ పార్టీ నిలుస్తుందని తెలియజేశారు. తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గం, ఆంధ్రలో కమ్మ, కాపు, బ్రాహ్మణ సామాజిక పార్టీలో కూటమిగా చేరి దళితులకు అందవలసినటువంటి ఎన్నో పథకాలను దూరం చేస్తూ చదువు విద్యలను నిర్లక్ష్యం చేస్తూ రాజకీయంగా బహుజనులకు అండగా నిలవడానికి ఎదుగుతున్నటువంటి ముఖ్య నాయకులపై దాడులు చేయడాన్ని బహుజన సమాజ్ పార్టీ ఖండిస్తుందన్నారు.

# దీప్తి డ్వాక్రా సంఘంలో డబ్బులు స్వాహా

*4 లక్షలు చెల్లించాలని నోటీసు.. పోలీస్ స్టేషన్లో సంఘం సభ్యుల ఫిర్యాదు*

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
యాడికి మండల కేంద్రంలోని మాల వీధిలో దీప్తి డ్వాక్రా మహిళా సంఘంలో డబ్బులు స్వాహా వ్యవహారం వెలుగుచూసింది. ఇంకా 4 లక్షలు చెల్లించాలని బ్యాంకర్లు నోటీసు ఇవ్వడంపై పోలీస్ స్టేషన్లో సంఘం సభ్యుల ఫిర్యాదు చేశారు. 2023 నవంబర్ 6వ తేదీ ఏడిసిసి బ్యాంక్‌లో 8 లక్షల రూపాయలు రుణం మంజూరైంది. ప్రస్తుతం 25 కంతులు ప్రతి సభ్యురాలు 3 వేల రూపాయలు వంతున చెల్లించారు. అయితే బ్యాంకు అధికారులు ఇంకా 4 లక్షల రూపాయలు చెల్లించాలని నోటీసులు అందజేయడంపై సోమవారం సంఘం 2వ లీడర్ కళావతి యాడికి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ రుణం తీసుకున్న మాట వాస్తవమే అని ప్రతి ఒక్కరు 3000 ప్రకారం మొదటి లీడర్ రాజమ్మకు 25 కంతులు చెల్లించినట్లు తెలిపారు. కేవలం ఒక కంతు మాత్రమే చెల్లించాల్సి ఉందన్నారు. అయితే బ్యాంకు అధికారులు నాలుగు లక్షల రూపాయలు చెల్లించాలని నోటీసు అందజేసినట్లు తెలిపారు. వీటితో సంఘం సభ్యులు పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి తమకు న్యాయం చేయాలని సీఐ శ్రీనివాసుకు కోరారు. సీఐ శ్రీనివాసులు. ఏపీఎం చంద్రశేఖర్ ఆనిమేటర్. సంఘం లీడర్ పిలిపించి విచారణ చేస్తామని తెలిపారు.

# మరింత వేగంగా స్వామివారి దర్శనం..

**తిరుమల (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
శ్రీవారి భక్తులకు స్వామివారి దర్శనం భక్తులకు వేగంగా జరిగేందుకు అనేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా అత్యాధునిక ఏఐ టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకునేందుకు సిద్ధమవుతోంది. తిరుమలలో అన్నీ చోట్ల ఈ ఏఐ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. దీని వల్ల భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు అంచనా వేసి దర్శనం వేగంగా జరిగేలా చేయనున్నారు. ఏఐ టెక్నాలజీతో నడిచే ఈ ఫేష్ రికగ్నేషన్ సీసీ కెమెరాల ద్వారా భక్తుల రద్దీని అధికారులు ఎప్పటికప్పుడు వేగంగా అంచనా వేయవచ్చు. భక్తుల రద్దీ ఎక్కడ ఎలా ఉందనే విషయాన్ని తెలుసుకోవడం వల్ల వేగంగా శ్రీవారి దర్శనం వేగంగా జరిగేలా ఏర్పాట్లు చేయనున్నారు. ఆలయ పరిసర ప్రాంతాలు, మాడ వీధుల్లో ఈ ఏఐ ఆధారిత కెమెరాలను టీటీడీ ఏర్పాటు చేసింది. వీటి ద్వారా భక్తుల కదలికలను తెలుసుకోనున్నారు. ఈ సీసీ కెమెరాలను వైకుంఠం క్యాకాంప్లెక్స్–1లోని ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌కు అనుసంధానిస్తారు. దీంతో డ్యూటీలో ఉన్న అధికారులు నిరంతరం భక్తుల రద్దీ ఎలా ఉందనే విషయాలను గమనించవచ్చు. అలాగే భద్రత కోసం కూడా ఇవి ఉపయోగపడనున్నాయి.

# దివ్యాంగుల సంక్షేమానికి తూట్లు పొడిచిన కూటమి ప్రభుత్వం

*వైసిపి జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు ఉపేంద్ర గౌడ్*

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి తూట్లు పొడిచిందని వైసిపి అనంతపురం జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు ఉపేంద్ర గౌడ్ ఆరోపించార. అనంతపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం వైసిపి అనంతపురం జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు ఉపేంద్ర గౌడ్ మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దివ్యాంగులకు సంబంధించిన ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదన్నారు. దివ్యాంగులకు ఇప్పుడు ఇస్తున్న 6 వేల రూపాయల పెన్షన్ కూడా టిడిపి ప్రభుత్వ ఘనత కాదని మందకృష్ణ మాదిగ పోరాటం చేసి టిడిపి నేతల మెడలు వంచితేనే అది సాధ్యమైందన్నారు. దివ్యాంగులకు 6 వేలు రూపాయలు పెన్షన్ ఇప్పించిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కుతుందన్నారు. ఆ క్రెడిట్ ని కూడా టిడిపి ప్రభుత్వం చోరి చేసి.. తమ జేబులో నుంచి పెన్షన్ ఇస్తున్నట్టుగా గొప్పలు చెప్పుకుంటుందని మండిపడ్డారు. టిడిపి దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్, కోటేశ్వరరావు నిన్నటి రోజున వైసీపీ నేత మాజీ మంత్రి అంబటి రాంబాబు మాజీ మంత్రి జోగి రమేష్ పై మాట్లాడిన మాటలు అత్యంత హేయమన్నారు. కోటేశ్వరరావు మాట్లాడిన విధంగా టిడిపి పార్టీ అధినాయకులపై తాము మాట్లాడగలమని అయితే అది తమ విధానం కాదన్నారు. దివ్యాంగులకు సంబంధించి ఒక్క సమస్య పరిష్కారం చేయకుండా ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యంపై మాట్లాడని కోటేశ్వరరావు వైసీపీ నేతలపై అవాకులు చవాకులు పేలడం విడ్డూరమన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కరువయ్యాయని అలాగే హాస్టల్స్ లో సీసీ కెమెరాలు లేక విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని వాటికి నిధులు విడుదల చేయలేని దౌర్భాగ్య పరిస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని దమ్ముంటే వాటిపై మాట్లాడాలని కోటేశ్వరరావుకు హితవు పలికారు. ట్రైనింగ్ ప్రొడక్షన్ సెంటర్లు మూసివేసి, దివ్యాంగుల 21 రకాల వైకల్యాల ఉపకరణాల తయారీ కేంద్రాలు మూసివేసి ప్రభుత్వం చోద్యం చూస్తుందని మండిపడ్డారు. ఈరోజు కోటేశ్వరరావు ఈ విషయాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా దివ్యాంగులను మోసం చేస్తున్నారని అన్నారు. కోటేశ్వరరావు ఇలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై.. ఇష్టానురీతిలో మాట్లాడితే తామే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో దివ్యాంగుల హక్కులు..సాధన దిశగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై రాజీలేని పోరాటం సాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. దివ్యాంగుల విభాగం సభ్యులు పాల్గొన్నారు.



# కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు

## డీపీఎంఓ రామచంద్ర..

**యాడికి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
తాడిపత్రి రూరల్ పరిధిలోని చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కుష్టువ్యాధి నిర్మూలనపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం స్పర్శ అవేర్నెస్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చుక్కలూరు వైద్య అధికారి. లావణ్య. డాక్టర్ కేశవనంద. డిపిఎమ్ఓ రామచంద్ర కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పర్శ లేని మచ్చలు, రాగి రంగు మచ్చలు, కనురెప్పలు రాలిపోవటం, కాళ్ళకు చెప్పులు జారిపోవటం, చేతులతో వస్తువులను గట్టిగా పట్టుకోలేకపోవటం కుష్టు వ్యాధి లక్షణాలు అన్నారు. కుష్టువ్యాధి ఎలా సంక్రమిస్తుంది, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్యసేవలపై ప్రజలకు వివరించారు. అనంతరం ఈ గ్రామంలో అనుమానం ఉన్న వారికి లెప్రెసి ఎం సి ఆర్ చెప్పులు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ .లావణ్య, డాక్టర్ కేశవనంద, డిపిఎమ్ఓ రామచంద్ర, పి హెచ్ హేమలత. ఎం పి హెచ్ఈఓ లక్ష్మన్న. నోడల్ ఆఫీసర్ నారాయణ.ఆశ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.


చుక్కలూరు గ్రామంలో లెప్రసి ఎం సి ఆర్ చెప్పులు అందిస్తున్న డాక్టర్ లావణ్య. కేశవ నంద, డిపిఎమ్ఓ రామచంద్ర


కుష్టువ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేస్తున్న చిక్కులూరు వైద్యులు లావణ్య. కేశవ నంద. డిపిఎమ్ఓ రామచంద్ర లెప్రసి ఎం సి ఆర్ చెప్పులు అందిస్తున్న దృశ్యం

# వైకాపా నాయకుల ఇళ్లపై దాడులు దుర్మార్గం

*మండల వైసీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి ..*

**దువ్వూరు (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలే లక్ష్యంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని దువ్వూరు మండల వైసీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు.



సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాజకీయ ప్రయోజనాల కోసం వ్యక్తిగత దాడులకు దిగడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని మండిపడ్డారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యేలు భూమన కరుణాకర్ రెడ్డి, జోగి రమేష్ వంటి సీనియర్ నాయకుల ఇళ్లపై దాడులు చేయడం, వారి ఆస్తులను నష్టం కలిగించడం అత్యంత హేయమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. "రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారు. ఇళ్లల్లో ఉన్న మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం కూటమి నేతల అహంకారానికి నిదర్శనం" అని శంకర్ రెడ్డి దుయ్యబట్టారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీ.కుళ్లాయప్ప..*

**బద్వేల్ (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
33/11 కేవి బద్వేల్ సబ్ స్టేషన్ పరిధిలో క్రొత్త బ్రేకర్ ఏర్పాటు చేస్తున్నందున ఈనెల 3వ తేదీ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీ.కుళ్లాయప్ప , అసిట్టంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ మేరి షర్మిల రాణి తెలిపారు.



మంగళవారం ఉదయం 10 నుండి 11 గంటల వరకు , తిరిగి మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో కోత ఉంటుందని తెలిపారు. దీనికి వినియోగదారులు సహకరించాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీ.కుళ్లాయప్ప , అసిట్టంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ మేరి షర్మిల రాణి కోరారు.

# ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యంపై దాడి

*మాజీ జడ్పీటిసి సభ్యురాలు బీరం శిరీష రెడ్డి ..*

**బద్వేల్ (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత నీచమైనవని, అవి ప్రజాస్వామ్య వ్యవస్థపై చేసిన దాడిగా బద్వేలు మాజీ జడ్పీటిసి సభ్యురాలు బీరం శిరీష రెడ్డి మండిపడ్డారు.



ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రిపై వ్యక్తిగతంగా దిగజారుడు వ్యాఖ్యలు చేయడం రాజకీయ అసహనానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. విమర్శల పేరుతో వ్యక్తిగత దూషణలకు దిగడం వైసీపీ నేతల రాజకీయ పతనాన్ని స్పష్టంగా చూపుతోందని అన్నారు. తమ పాలనలో జరిగిన అవినీతి, వైఫల్యాలు ప్రజల్లో బహిర్గతమవుతున్న వేళ, వాటి నుంచి దృష్టి మళ్లించేందుకే ఇలాంటి వ్యాఖ్యలకు వైసీపీ నేతలు దిగుతున్నారని ఆమె విమర్శించారు. గతంలో కూడా చంద్రబాబు నాయుడు గారి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రజలు మర్చిపోలేదని గుర్తు చేశారు. ఇలాంటి నీచ రాజకీయాలను ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని, అయినప్పటికీ అదే ధోరణి కొనసాగించడం వైసీపీ నేతల అహంకారాన్ని స్పష్టంగా చూపుతోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలకు అంబటి రాంబాబు వెంటనే ప్రజల ముందుకు వచ్చి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. రాజకీయాల్లో హుందాతనం, విలువలు ఉండాలని, వ్యక్తిగత దూషణలతో రాజకీయాలు చేయడం ఇకనైనా మానుకోవాలని వైసీపీ నేతలకు ఆమె హితవు పలికారు

# దివ్యాంగులకు సర్టిఫికెట్ల జారీలో సులభతర విధానం అవలంబించాలి

*బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్..*

**విజయవాడ (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
దివ్యాంగులకు వైకల్యం ధృవీకరణ పత్రం తీసుకోవడం లో ఇబ్బందులు ఉన్నాయని బిజెపి జనతా వారధికి లెక్కకు మించి ఫిర్యాదులు రావడంతో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ స్పందించారు . పుట్టిన ప్రతి పౌరుడికీ గౌరవంగా జీవించే హక్కు ఉన్నట్లే, దివ్యాంగులకు కూడా అదే హక్కు ఉంది. కానీ నేడు ఆ హక్కును పొందాలంటే దివ్యాంగుడు తన దివ్యాంగత్వాన్ని కాదు, తన సహనాన్ని నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ వాపోయారు. ఇదే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని బిజెపి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. అధికారుల నిర్లక్ష్యం మంచిది కాదు. దివ్యాంగులకు మరింత నాణ్యమైన సేవలకోసం ఆలోచన చేయాలన్నారు. భారతీయ జనతా పార్టీకి దివ్యంగుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. వారి ఆవేదన మా మనసులను కలచివేసింది. దివ్యంగుల సర్టిఫికేట్ కోసం వారు పడుతున్న బాధలు వర్ణనాతీతం. సర్టిఫికెట్ ఎప్పుడూ వస్తుందో తెలీయదు. ఎందుకు రిజెక్ట్ అయ్యిందో తెలియదు ప్రభుత్వం జారీ చేసే దివ్యాంగుల సర్టిఫికెట్ ద్వారానే పెన్షన్, విద్య, ఉద్యోగాలు, రిజర్వేషన్లు, పథకాలు లభిస్తున్నప్పటికీ, ఆ సర్టిఫికెట్ కోసం ఒక దివ్యాంగుడు గ్రామ సచివాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా మెడికల్ బోర్డు అంటూ కనీసం 6 నుంచి 9 మంది అధికారుల చుట్టూ నెలలుపాటు తిరగాల్సి వస్తోందిదన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ క్లినిక్

**ఆర్డీఓ సాయి శ్రీ..**

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
ప్రజల భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వ ఆదేశానుసారం రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేసినట్లు ఆర్డిఓ సాయి శ్రీ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్వరద కిషోర్ ఆధ్వర్యంలో సోమవారం రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేశానేజ ఈ సమావేశానికి విచ్చేసిన ఆర్డీవో సాయి శ్రీ మాట్లాడుతూ ప్రజలకు భూమి సమస్యలు ఉంటే హక్కు



ప్రజల అర్జీలను పరిశీలిస్తున్న రెవిన్యూ సిబ్బంది




సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో సాయిశ్రీ

పత్రాలు అధికారులకు చూపించి పరిష్కరించుకోవాలన్నారు. సమావేశానికి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించి పరిశీలించి వాటి వివరాలు సంబంధిత విఆర్వోలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందుగా ప్రజల భూ సమస్యలు నెరవేర్చేందుకు సంబంధిత రెవిన్యూ సిబ్బంది. సమస్యలను రిజిస్టర్ చేసుకొని ఏ ప్రాంతంలో దాని సంబంధించిన సమస్య ఉందో అక్కడికి పంపిస్తూ ఐదు భాగాలుగా ఏర్పడి సమస్యల పరిష్కరించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు, ఎంపీడీవో, ఏపీవో, ఏవో, పోలీసులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**జెడ్పి సీఈఓ ఓబులమ్మ..**

**ముద్దనూరు (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
ప్రతిఒక్కరు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని జడ్పీ సీఈవో ఓబులమ్మ పేర్కొన్నారు. స్థానిక మేజర్ పంచాయతీలోని పాత బస్టాండ్ పరిసర ప్రాంతాలను సోమవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడంలో ఎంత పాత్ర ఉంటుందో, అదే తరహాలో సమంత దుకాణాల యజమానుల సహకారం ఉండాలని అన్నారు. అనంతరం సమంత దుకాణ యజమానులతో ఆమె



దంపింగ్ యార్డ్‌ను పరిశీలిస్తున్న డిఎల్డి ఓ రామాంజనేయులు, ఎంపీడీవో రాధాకృష్ణవేణి



దుకాణదారులకు అవగాహన కల్పిస్తున్న జెడ్పి సీఈఓ ఓబులమ్మ

మాట్లాడుతూ రోడ్లపైకి బస్టాండు వైపు మురికి నీటిని వదలడం కానీ, వ్యర్థ పదార్థాలు వేయడం కానీ వేస్తే దుకాణాల యజమానులకు నోటీసులు ఇచ్చి అపరాధ రుసుము వేయాలని ఆదేశించారు. అనంతరం డిఎల్డిఓ రామాంజనేయులు ఎంపీడీవో రాధాకృష్ణ వేణి డిఎన్ పల్లె సమీపంలో ఉన్న చెత్త నుండి సంపద సేకరించి డంపింగ్ యార్డ్ ను పరిశీలించి అక్కడ తయారైన వర్మి కంపోజ్ ఎరువులను పరిశీలించారు. అలాగే ఇంతవరకు వర్మి కంపోజర్ ఎంత సేల్ చేసింది సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు ఉన్నారు.

### కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో నాన్ టీచింగ్ పోస్టులకు

# దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు న్యాయం చేయాలి

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని..**

**బద్వేల్ (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాఖుఎష్టు నాన్ టీచింగ్ పోస్టుల ఉద్యోగాల కోసం జిల్లాలో వేలమంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని అటువంటి వారికి న్యాయం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని అన్నారు. పోస్టు భర్తీ ప్రక్రియలో అధికారులు ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా అర్హత కలిగిన నిరుద్యోగులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని సోమవారం నాడు బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఏవో ఉదయభారతికి డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి మూడవ తేదీ నుండి 11వ తేదీ వరకు నిరుద్యోగుల గురించి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో నాన్ టీచింగ్ పోస్టుల కోసం నిరుద్యోగ అభ్యర్థుల నుంచి అప్లికేషన్ ప్రక్రియను ప్రారంభించారు కడపలో సర్వ శిక్ష అభియాన్ కార్యాలయంలో అప్లికేషన్లు నిరుద్యోగుల నుంచి స్వీకరించడం జరిగింది . అయితే జిల్లాలలో 35 పోస్టులకు గాను 3500 అప్లికేషన్లు నిరుద్యోగులు పోస్టుల కోసం దరఖాస్తు అప్లై చేశారు అయితే ఈ పోస్టుల భర్తీ ప్రక్రియలో అనుమానాలు కలుగజేస్తున్నాయని వారు తెలిపారు ఉద్యోగాలకు అప్లై చేసుకున్న నిరుద్యోగులకు అధికార గుర్తింపుతో ఎటువంటి రసీదు ఇవ్వలేదని క్రమసంఖ్య వేసి నిరుద్యోగులకు పేపర్ ఇచ్చారని అన్నారు అదేవిధంగా పోస్టుల భర్తీ ప్రక్రియ గురించి నిరుద్యోగుల అప్లికేషన్లు వంటివి ఇతర సమాచార వెబ్ సైట్లో ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు అంతే కాకుండా రాజకీయ జోక్యం ఉంటివి జరుగుతున్నాయి అన్న




వినతిపత్రం అందిస్తున్న భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని

ప్రచారం విస్తృతంగా జరుగుతుందని వారు అన్నారు కావున నిరుద్యోగులకు అన్యాయం జరగకుండా అప్లై చేసిన నిరుద్యోగులకు పేర్లు అప్లికేషన్స్ వివరాలు వెంటనే అధికారికి వెబ్సైట్లో కుందుపరిచి నియామక ప్రక్రియ పై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ముఖ్యంగా రాజకీయ జోక్యం లేకుండా అర్హత కలిగిన నిరుద్యోగులకు న్యాయం చేయాలని సంబంధిత కార్యాలయాల ద్వారా అధికార ప్రకరణ విడుదల చేసి నిరుద్యోగులు నెలకొన్న అనుమానాలు నీ వృత్తి చేయాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో పోస్టులలో అవకతవకలు జరుగుతే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరుద్యోగుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ బద్వేల్ రూరల్ అధ్యక్షులు మూడమాల ఓబుల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### 18, 19 తేదీల్లో విశాఖలో

# ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ,మిలాన్-2026

**అమరావతి (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
అమరావతి,2 ఫిబ్రవరి:విశాఖపట్నంలో ఈనెల 18న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ(ఐఎఫ్ఆర్), 19న మిలాన్-2026 జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం ఎపి సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో విశాఖపట్నం తూర్పు నావికాదళం చీఫ్ ఆఫ్ నావల్ కమాండ్ వైస్ అడ్మిరల్ సుశీల్ మీనన్(వివిఎస్ఎం),ఇతర నౌకాదళ అధికారులు సమావేశమై చర్చించారు. ఈ అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ(×ఫీ=)లో దేశ విదేశాల నుంచి పెద్దఎత్తున నౌకలు,ఎయిర్ క్రాఫ్ట్ లు పలువురు ప్రతినిధులు హాజరు కానున్నారని ఆయన సిఎస్ కు వివరించారు. ముఖ్యంగా శ్రీలంక,ఇరాన్ తదితర 19 దేశాలకు చెందిన నౌకలు,సుమారు 4వేల మంది వరకూ ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. అలాగే అమెరికా,జర్మనీ,ఫ్రాన్స్ దేశాలకు చెందిన మూడు నౌకలు150 మంది వరకూ ప్రతినిధులు పాల్గోనున్నారని చెప్పారు. అదే విధంగా మన దేశానికి సంబంధించి 90 నౌకలు,45 ఎయిర్ క్రాఫ్ట్ లు,సుమారు 600 మంది ప్రతినిధులు పాల్గొనున్నారని చెప్పారు. ఈనెల 18న విశాఖపట్నం సముద్రతీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ,19న సిటీ పరేడ్ ఉంటాయన్నారు. ఈఫ్లీట్ రివ్యూకు రాష్ట్రపతి ద్రౌపతిముర్ము,రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని, మిలాన్‌కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్,ఇంటర్నేషనల్ సిటీ పరేడ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు తదితర ప్రముఖులు హాజరవుతారని వివరించారు. ఈసందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ విశాఖలో జరిగే అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ మరియు మిలాన్-2026 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలను పూర్తి స్థాయిలో అందించడం జరుగుతుందని తూర్పు నౌకాదళ అధికారులకు చెప్పారు. ఇందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమానికి



రాష్ట్రపతి,రక్షణ మంత్రి,గవర్నర్,ముఖ్యమంత్రి వంటి వివిఐపిలు హాజరు అవుతున్న నేపధ్యంలో అందుకు అనుగుణంగా తగిన బందోబస్తు ఇతర ఏర్పాట్లను చేయాలని సిఎస్ విజయానంద్ అధికారులను ఆదేశించారు.
ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ అంటే:భారత రాష్ట్రపతి తన హయాంలో నౌకాదళ సామర్థ్యాన్ని ఒకసారి సమీక్షిస్తార దానినే ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ అంటారు. ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ అంటే దేశ నౌకాదళం తోపాటు పొరుగు దేశాలకు చెందిన నౌకలు పాల్గొంటాయి. ఈ సందర్భంగా ఆయా దేశాలకు చెందిన నౌకల సామర్థ్యాలను రాష్ట్రపతి సమీక్షిస్తారు. ఈ కార్యక్రమంలో కీలకమైన యుద్ధనౌకలు,సబ్‌మెరైన్లు పాల్గొంటాయి.
మిలాన్ అంటే:వివిధ దేశాలకు చెందిన నౌకాదళాలు ప్రదర్శనలో పాల్గొంటాయి. సముద్ర కార్యకలాపాల్లో పరస్పర సహకారం,సామర్థ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి ఉద్దేశించి నిర్వహించే కార్యక్రమమే మిలాన్. ఈ సందర్భంగా ఆయా దేశాలకు చెందిన సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఈసమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు, ప్రోటోకాల్ అదనపు డైరెక్టర్ మోహన్ రావు పాల్గొన్నారు. అలాగే వర్చువల్ గా టిఆర్అండ్బి స్పెషల్ సిఎస్ కృష్ణబాబు,ఐజి ఆపరేషన్స్ సిహెచ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.



పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

# అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా సమస్యల పరిష్కారం

*తహసీల్దార్ వై. సంజీవరెడ్డి..*

**దువ్వూరు (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
ప్రజల నుండి అందిన ప్రతి అర్జీకి నాణ్యతతో కూడిన పరిష్కారం చూపి, ఫిర్యాదుదారుడు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేలా చూడాలని దువ్వూరు తహసీల్దార్ వై. సంజీవరెడ్డి మండల అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో ఆయన పాల్గొని బాధితుల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యటించి సమస్యల తీవ్రతను పరిశీలించాలని సూచించారు. కింది స్థాయి సిబ్బందిపై ఆధారపడకుండా ఉన్నతాధికారులే నేరుగా విచారణ చేపట్టి, పారదర్శకమైన పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ యాదవ్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈ శివకుమార్, ఉపాధి హామీ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



బాలికలకు అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు

# అసాంఘిక శక్తుల పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలి

**బద్వేల్ (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
అసాంఘిక శక్తుల పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలని మండల విద్యాధికారి మహమ్మద్ షఫీ, సిఐ హేమసుందర్, ఎస్ఐ యోగేంద్ర అన్నారు. శ్రీ అవధూత కాశీనాయన మండలం నరసాపురం ఎపి మోడల్ స్కూల్‌లో మండల విద్యాధికారి మహమ్మద్ షఫీ, ప్రిన్సిపాల్ సౌజన్య ఆధ్వర్యంలో 9, 10, ఇంటర్ బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ హేమసుందర్, ఎస్ఐ యోగేంద్ర మాట్లాడుతూ అసాంఘిక శక్తులు నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవాలని అన్నారు. చుట్టూ ఉన్నవారు, సమాజం పట్ల అవగాహన ఉండాలన్నారు. చెడు సావాసాలు వదిలి చక్కగా చదువుకోవాలన్నారు. తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. సోషల్ మీడియా, సైబర్ క్రైం పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సి సిబ్బంది , పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ధనమ్మ మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైకాపా అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి

# ధనమ్మ మృతికి నివాళులు

**బద్వేల్ (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
బి. కోడూరు మండలంప్రభలవీడు గ్రామ పంచాయతీ సర్పంచ్ నాగిరెడ్డి జయరామిరెడ్డి వదిన శ్రీమతి ధనమ్మ అనారోగ్య కారణాలతో సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గం వైకాపా అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి ధనమ్మకు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమములో బి.కోడూరు మండలము ొహ=ఞూ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్ నాగిరెడ్డి జయరామిరెడ్డిని పరామర్శిస్తున్న వైకాపా అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి

# కపాటిపాలెంలో ఘనంగా కానుక మాత ఉత్సవాలు

**నెల్లూరు (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
నెల్లూరు నగరం 51వ డివిజన్ కపాటిపాలెంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కొండా మల్లికార్జున్ మరియు బాలకృష్ణల ఆధ్వర్యంలో పరిశుద్ధ కానుక మాత సుప్రమహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ శ్రీ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి గారు హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, ఆయన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేద ప్రజలకు, భక్తులకు స్వయంగా ఆహారాన్ని వడ్డించి తన ఉదారతను చాటుకున్నారు.?ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లపాక అనురాధ, ఇంతియాజ్, మరియు సూరిశెట్టి నరేంద్ర గారు పాల్గొని ఉత్సవాల నిర్వహణను పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



లబల్ల చెరువుకు నీరు అందించాలని ఎమ్మెల్సీ కంచర శ్రీకాంత్‌కు వినతి పత్రం అందిస్తున్న గ్రామస్తులు

## బల్ల చెరువుకు కృష్ణా జలాలు అందించండి

### ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కు రైతులు మనవి

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
మండలం పరిధిలోని బల్ల చెరువుకు కృష్ణా జలాలను అందించి రైతులని ఆదుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు రైతులు వినతిపత్రం అందించారు. బల్ల చెరువు ఆయకట్టలో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు అధికంగా ఉన్నారని తెలిపారు .వర్ష కాలంలో నామమాత్రంగా పంటలు సాగు చేసేవారిని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృష్ణా జలాలు కుప్పంకు రావడంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు చెప్పారు. బల్ల చెరువుకి కృష్ణా జలాలను అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. దీనిపై చెరువు నీళ్ళు మళ్లించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు.

## కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమం

**రామకుప్పం (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
కుష్టువ్యాధి నివారణ లక్ష్యంగా ప్రజలందరూ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండి కుష్టు నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి మాజీ సర్పంచ్ సీతాపతి పేర్కొన్నారు. సోమవారం రామకుప్పం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్పర్శ కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం , ఆరోగ్య శాఖ పనిచేస్తుందని వీటికి అనుగుణంగా ప్రజల్లో, విద్యార్థుల్లో కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలో ఎక్కడ లేని విధంగా సంజీవిని పథకాన్ని అమలు చేసి ఎలాంటి వ్యాధులు ఉన్న వాటిని గుర్తించి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోవాలి అన్నారు .కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వారి కుటుంబం పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా వారిని మనతో సమానంగా గౌరవించాలని కుష్టు వ్యాధిగ్రస్తులు ఉన్న లేక అలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు ఉంటే వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చి వారి జీవితాల నుండి కుష్టు వ్యాధిని దూరం చేయడానికి ప్రజలు తమ సహకారాన్ని అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామకృష్ణప్ప , అల్లి శ్రీను, అవినాష్ రెడ్డి , శ్రీరాములు,చంద్రశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ధనుంజయులు, ఆరోగ్య సిబ్బంది మస్తాన్ బాష, శోభారాణి, ఉపాధ్యాయులు ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



కుష్టువ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

## అమరావతి భూములతో సమానంగా రాయలసీమ భూములకు నష్ట పరిహారం చెల్లించాలి

భూముల నష్ట పరిహారం చెల్లింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీరు అయినవారికి ఆకులలో కాని వారికి చేతులలో అన్నట్లు,ఇప్పటికే అభివృద్ధి చెందిన అమరావతి రైతులకు ఒక న్యాయం,కరువు కోరల్లో చిక్కుకున్న రాయలసీమ రైతాంగానికి మరో న్యాయం. అత్యంత కరువు పీడిత ప్రాంతమైన రాయలసీమలో భూ సేకరణకు అమరావతి భూములతో సమానంగా ఎకరాకు కోటి రూపాయలు చెల్లించాలి. వర్షాలు లేక,పంటలు పండక పండిన పంటకు గిట్టుబాటు ధర లేక వలసలు, ఆత్మహత్యలకు గురి అవుతున్న అనంతపురం జిల్లాలో జీడిపల్లి నుంచి అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ వరకు నిర్మిస్తున్న కాలువ నిర్మాణానికి ప్రభుత్వం సేకరిస్తున్న సుమారు వెయ్యి ఎకరాల భూమికి,ఎకరా కోటి రూపాయల ప్రకారం చెల్లించాలి.



ఈ కాలువ నిర్మాణానికి 2018 లోనే భూసేకరణకు శ్రీకారం చుట్టి,పట్టా భూములకు మాత్రమే ఎకరా ఎనిమిది లక్షల ప్రకారం కొద్దిమందికి చెల్లించి,చుక్కల భూములు,డీ పట్టా భూములకు ఎటువంటి పరిహారం ఇవ్వకుండా పేద, మధ్యతరగతి రైతాంగాన్ని మోసం చేసారు.

ప్రభుత్వాలు మారినప్పుడల్లా జీడిపల్లి అప్పర్ పెన్నార్ కాలువ డి పి ఆర్ మారుస్తున్నారే కానీ ఇంత వరకు ఒక్క ఎకరాకు నష్ట పరిహారం చెల్లించింది లేదు,గంప మన్ను ఎత్తింది లేదు,చుక్క నీరు తెచ్చింది లేదు.కేవలం ప్రకటనలకే పరిమితమై,రైతుల భూములను కారు చౌకగా కొట్టేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

అనంతపురం జిల్లాలో రైతులకు భూమి తప్ప ఏ ఆధరువు లేదు.రైతు ఒక్కసారి భూమి పోగొట్టుకుంటే ఇక్కడ నివసించే పరిస్థితి లేదు. ప్రాజెక్టుల కోసం భూములు త్యాగం చేసిన రాయలసీమ రైతాంగం రాష్ట్రాన్నే వదిలి వెళ్లి పోయిన సందర్భాలు అడుగడుగునా మనకు కనబడతాయి. శ్రీశైలం ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతులు,వారి కుటుంబాలు ఎక్కడ ఉన్నాయో ఎవరికీ తెలియదు.సీమ రైతాంగం చేసిన త్యాగాలను కనీసం ప్రభుత్వాలు గుర్తించడం లేదు. ఏ ఆదరువు లేని ఇక్కడి రైతాంగం,వారి పిల్లల చదువులు,పెళ్లిళ్ల కోసం భూమిని అమ్ముకునే మార్గం తప్ప మరో మార్గం లేదు.

ఇక్కడ నిర్మిస్తున్న ప్రాజెక్టులలో నీళ్లు వస్తాయో లేదో తెలియదు కానీ,వాటిని నిర్మిస్తున్న కాంట్రాక్టర్లు,వాటి కోసం డి పి ఆర్ లు తయారు చేస్తున్న కంపెనీలు,రాజకీయ నాయకులు మాత్రం కోట్లకు పడుగు లెత్తుతున్నారు, కొత్త కొత్త కార్ల లో షికార్లు కొడుతున్నారు. ఇక్కడ భూములు సోలార్, విండ్ పవర్,ఇరిగేషన్ ప్రాజెక్టులు,కియా లాంటి భారీ పరిశ్రమలు,సైన్స్ సిటీ,తది తరాలకు భూములను కారు చౌకగా కొట్టేస్తున్నారు.ఆ కంపెనీలు వస్తాయని ముందే తెలిసిన రాజకీయ నాయకులు,రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు పేద రైతులతో ఎకరా లక్ష రూపాయలకు కొని,కోటి రూపాయలకు అమ్ముకుంటున్నారు. కంపెనీల ఏర్పాటుకు ముందు చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం భూములు ఇచ్చిన రైతాంగానికి ఇంటికొక్క ఉద్యోగం ఇస్తామన్న మాట కూడా నిలబెట్టుకున్న దాఖలాలు లేవు.

ఎడారి జిల్లాలో భూములు పోగొట్టుకున్న రైతుని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది.దీనికి స్థానిక ప్రజా ప్రతినిధులు ముందుండి రైతాంగం నుండి సేకరిస్తున్న భూములకు నష్టపరిహారం చెల్లించిన తరువాతనే పనులు మొదలు పెట్టేటట్టుగా చర్యలు తీసుకోవాలి.అలా కాకుండా భూములు సేకరించడం పై ఉన్న శ్రద్ధ,రైతాంగానికి గౌరవ ప్రదమైన నష్టపరిహారాన్ని చెల్లించాలనే స్పృహ ఉండడం లేదు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని నష్ట పరిహారం ఇచ్చేంతవరకు పనులు జరగకుండా చర్యలు తీసుకోవాలి,అలా చేయకపోతే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రైతుల వైపున నిలబడి పోరాటం చేస్తుంది

**– కె.వి రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు,**
**“వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక” అనంతపురం.**

## లండన్ లో పర్యటిస్తున్న మంత్రి నారాయణ బృందం


**లండన్, ఫిబ్రవరి 2 :**
ఇంగ్లాండ్ రాజధాని లండన్‌లో మంత్రి నారాయణ, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్,అమరావతి గ్రోత్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శౌంరి శ్రీనివాస్ తోపర్యటిస్తున్నారు.వ అమరావతిలో నిర్మించ తలపెట్టిన అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ,టూరిజం ప్రాజెక్ట్ లను ఈ పర్యటనలో అధ్యయనం చేస్తున్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయండి

### భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు.. అధికారులతో మంతుల సమీక్ష... దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి..

**శ్రీశైలం (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా, భక్తి పారవశ్యంతో సజావుగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. శ్రీశైలంలోని సదాశివయ్య భవన్‌లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఎక్స్-అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి కలిసి సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్, శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, శ్రీశైలం, ఆత్మకూరు డీఎఫ్‌వోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదిన వేడుకల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వహణ, దర్శన ఏర్పాట్లు, వసతి, భద్రత, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. గత సంవత్సరం ఎదురైన లోపాలను సవరించడంతో పాటు, సంభవించే సమస్యలను ముందుగానే అంచనా వేసి పరిష్కార మార్గాలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎస్‌ఓపీని ఆధారంగా చేసుకొని అన్ని ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాల్లో సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌కు శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం అన్ని ఆలయాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. భక్తులకు సజావుగా, సంతృప్తికరంగా దైవ దర్శనం కల్పించినప్పుడే ప్రభుత్వ చర్యలు విజయవంతమైనట్లవుతాయని స్పష్టం చేశారు. వీఐపీ, వీవీఐపీ దర్శనాలకు ప్రత్యేక స్లాట్లు కేటాయించి, నిర్ణయించిన సమయంలోనే దర్శనం జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అటవీ సంరక్షణ పరిధిలో ఉన్న ఆలయ ప్రాంతంలో విస్తరణ సాధ్యం కాకపోయినా, భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అడవి మార్గంలో 48 కిలోమీటర్లు నడక దారిలో వచ్చే శివ భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా అటవీ శాఖ అధికారులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి సమస్యలను అధిగమించాలని మంత్రి ఆదేశించారు. గత ఏడాది తరహాలోనే ఈ సంవత్సరం కూడా భక్తులకు ఉచిత లడ్డూ ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 14, 15 తేదీలలో రెండు రోజుల పాటు టోల్ గేట్ల వద్ద వాహనాలకు ఉచిత అనుమతి ఇవ్వాలని సూచించారు. రాత్రి వేళల్లో ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించాలని ఆదేశించారు. సాక్షి గణపతి వద్ద రహదారి విస్తరణకు అవసరమైన స్థలాన్ని అటవీ శాఖ అందించినందున, సంబంధిత అధికారులు తక్షణమే రహదారి పనులు చేపట్టాలని సూచించారు. శ్రీశైలానికి వచ్చి వెళ్లే ప్రతి భక్తుడు సంతృప్తికరంగా దర్శనం చేసుకున్నామన్న భావనతో తిరిగి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న హోం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి భారీగా తరలివచ్చే భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించే వారికి ముందుగా రిజిస్ట్రేషన్ చేయించి, తగిన స్థలాలను కేటాయించాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. ఉత్సవాల సమయంలో సున్నా ఘటనలు (వతీశీ ×అఎఱఎవఅ్‌ం) జరిగేలా అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీసు అధికారులకు మంత్రి ఆదేశించారు.

రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలానికి తరలివచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆత్మకూరు నుంచి దోర్నాల వరకు ఉన్న ప్రధాన రహదారుల మరమ్మతులు, విస్తరణ, గుంతల పూడిక, రహదారి భద్రతా చర్యలతో కూడిన పనులను ఈ నెల 8వ తేదీలోగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు.





సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు సమీక్ష సమావేశానికి హాజరైన ఉన్నతాధికారులు

# వై.ఎస్.జగన్‌వి హింసా రాజకీయాలు

### ఎంపీ కేశినేని శివనాథ్..

**ఢిల్లీ, ఫిబ్రవరి 2 :**
కల్తీ మనుషులు, నకిలీ పార్టీ వైసీపీకి డ్రామాలు ఆడాటం కొత్తకాదని...ఆనాడు బాబాయి హత్య కేసు సమయంలో, కోడి కత్తి డ్రామా, గులకరాయి డ్రామా ఆడారని..ఇప్పుడు రాష్ట్రంలో అలజడలు సృష్టించటానికి పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి డైరెక్షన్ లో వైసిపి నాయకులు తమ ఇళ్ల ను తామే తగలబెట్టుకుని నింద వేరే వాళ్లపై వేసే సరికొత్త డ్రామాకు తెరదీశారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ పై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏపీలోని తాజా రాజకీయ పరిస్థితులపై ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఢిల్లీలో సోమవారం మీడియాతో మాట్లాడారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో తన ఆద్వర్యంలో జోగి రమేష్ ఇళ్లు తగలబెట్టడం జరిగిందని వైసిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్నిఖండించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయని, సుమారు 734 పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్‌కు రాబోతున్నాయని తెలిపారు. దీని ద్వారా యువతకు విస్తృత స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. పెట్టుబడుల సాధనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు రాజకీయంగా అశాంతి సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు

రాష్ట్రంలో శాంతి భద్రతలను భంగం చేసే విధంగా కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి హింసాత్మక రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని, మరోవైపు నారా చంద్రబాబు నాయుడు శాంతియుత వాతావరణాన్నే కోరుకుంటున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగయ్యే సమయంలో మళ్లీ పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి ఆధ్వర్యంలో మళ్లీ కుట్రలు కుతంత్రాలు మొదలయ్యాయన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం



కలిగించాలనే ఉద్దేశ్యంతో వైసిపి నాయకులతో సీఎం చంద్రబాబు ను అసభ్య పదజాలంతో దూషించి టిడిపి నాయకులు, కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా జగన్ ప్రణాళిక రచించాడన్నారు. అయితే తమ నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు సమన్వయంతో వుండాలని దిశానిర్దేశం చేయటం జరిగిందన్నారు. సైకో మనస్తత్వం కలిగిన వై.ఎస్.జగన్ ఎక్కడ ఆనందంగా వున్న తట్టుకోలేడంటూ...ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందకూడదనే కంకణం కట్టుకుని కొత్త డ్రామాకి తెరదీశాడన్నారు. జగన్ రెడ్డి వైలెన్స్ కోరుకుంటే...సీఎం చంద్రబాబు సైలెన్స్ కోరుకుంటారన్నారు. రాష్ట్రం ప్రశాంతంగా వుండాలి.పెట్టుబడులు రావాలి..రాష్ట్రం సంక్షేమం. అభివృద్ధి పరంగా ముందుండాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని తెలిపారు.

రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు కులాన్ని తీసుకురావటం...దూరంగా వున్న వ్యక్తులకు లేనిపోని నిందలు ఆపాదించటం వై.ఎస్.జగన్ వికృత చేష్టలకు నిదర్శనమన్నారు. ఆదివారం విజయవాడ లో జరిగిన సంఘటన కి సంబంధించి వైసిపి నాయకులు కొత్త డ్రామా మొదలుపెట్టారన్నారు. తమ కార్యకర్తలు శాంతియుతంగా ధర్నా చేయటానికి వెళ్లితే....వైసిపి నాయకులు రెచ్చగొట్టి రాళ్లు విసిరితే..తమ మహిళ కార్యకర్తలకు గాయాలు కావటం జరిగిందన్నారు. సొంత ఇళ్లనే తగలపెట్టుకుని ఎదుటి వారిపై నిందలు వేసేందుకు వైసిపి నాయకులు కొత్త డ్రామాకి తెరదీశారన్నారు.

## బూతుల రాజకీయంతో లడ్డు కల్తీ పాపాలు కప్పిపుచ్చేయత్నం

### దేవినేని ఉమా ..

**విజయవాడ (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
లడ్డు ప్రసాదం కల్తీ వ్యవహారంలో బయటపడుతున్న నిజాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే జగన్‌మోహన్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి డైరెక్షన్‌లో వైసీపీ నేతలు అంబటి రాంబాబు, జోగి రమేష్ బూతుల రాజకీయాలకు తెరలేపారని టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గొల్లపూడిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కల్తీ మద్యం వ్యవహారంలో జనార్ధనరావు--జోగి రమేష్ మధ్య ఉన్న బంధం ద్వారా లక్షలు, కోట్ల రూపాయలు చేతులు మారిన విషయం ప్రజలకు తెలిసిందేనన్నారు. కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లు ప్రమాణం చేయాలంటూ వైసీపీ నేతలు మాట్లాడటం వారి దౌర్భాగ్యపు రాజకీయ ఆలోచనలకు నిదర్శనమని దేవినేని ఉమా అన్నారు. జగన్, వైవీ సుబ్బారెడ్డి కనుసన్నల్లో ఎవరిని తిట్టమంటే వారిపై బూతుల పురాణం మొదలెట్టారని ఆరోపించారు. జోగి రమేష్ రెచ్చగొట్టే ప్రసంగాలతో బూతుల పంచాంగాన్ని మొదలు పెట్టాడని, పిచ్చి ప్రేలాపనలతో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఉమా మండిపడ్డారు. “పిచ్చి కుక్కలను కొట్టినట్లు కొడతారా? ఎవర్ని కొడతారు?” అంటూ జోగి చేసిన వ్యాఖ్యలు అతడు జగన్ మెప్పుకోసం ఎంత దిగజారిపోయాడో చూపిస్తున్నాయన్నారు. తిరుపతి, మైలవరంలో జోగి రమేష్ చేసిన వ్యాఖ్యల్లో ఎక్కడా పశ్చాతాపం కనిపించలేదని, మహిళలను కించపరుస్తూ చేసిన దుర్మార్గమైన మాటల వల్లనే వైసీపీ 11 సీట్లకే పరిమితమైందని దేవినేని ఉమా గుర్తుచేశారు. బూతుపురాణం కట్టిపెట్టాలి : జోగి రమేష్ వాస్తవాలు మాట్లాడాలని, బూతుపురాణం, పిచ్చి ప్రేలాపనలు వెంటనే కట్టిపెట్టాలని హెచ్చరించారు.

## పెన్నా నది ఒడ్డున వెలుగులోకి వచ్చిన పురాతన నాగలింగేశ్వర స్వామి ఆలయం

**సంగం (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
నెల్లూరు జిల్లా చేజర్ల మండలం పెరుమళ్ళపాడు గ్రామ సమీపంలో పెన్నానది ఒడ్డున ప్రాచీన శైవ క్షేత్రం ఇసుక మేటల కింద ఇటీవలి కాలంలో వెలుగులోకి వచ్చింది. ఈ పురాతన నాగలింగేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఇటీవల సందర్శించారు. ఈ ఆలయం సుమారు 200-300 సంవత్సరాల పురాతన చరిత్ర కలిగి ఉండగా, వాస్తవిక ఆధారాల ప్రకారం ఇది 19వ శతాబ్దం కాలానికి చెందినదిగా పురావస్తు నిపుణులు తేల్చారు. కాలక్రమేణా వరదలు మరియు ప్రకృతినీటి ప్రవాహాల కారణంగా ఆలయం ఇసుక మేటల కింద నిగూఢమైన ఆలయం నిక్షిప్తమైంది. గ్రామ పెద్దలు ఆలయ స్థితిని గుర్తు పెట్టుకున్నప్పటికీ ఈ మధ్యకాలంలో అనగా 2020 తర్వాత స్థానిక యువకుల చొరవతో ఆలయ భాగాలు బయటపడినాయి. ఇంత ఘనమైన చరిత్ర గలిగిన దేవాలయాన్ని ఇటీవల దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్థానిక నాయకులు, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.

“ఇది తెలుగు వారి గొప్ప సంస్కృతి, ఆధ్యాత్మిక పరంపరకు నిలువెత్తు నిదర్శనమని. ఇలాంటి ఆలయం నెల్లూరు జిల్లా చేజర్ల మండలం



పెరుమాళ్ళ పాడు గ్రామ సమీపంలో పెన్నా నది ఒడ్డున ఉండటం జిల్లాకే తలమానికమని అంతటి చరిత్ర కలిగిన ప్రాచీన దేవాలయం ఇసుక మేటలు పూర్తిగా తొలగించి... దేవాదాయ శాఖ ప్రాచీన దేవాలయాలను, పూర్వ చరిత్రను, పవిత్రతను నిలబెట్టే దిశగా పని చేస్తుందనీ... ఇంత ఘనమైన చరిత్ర కలిగిన ఆలయం యొక్క సంరక్షణ, అభివృద్ధికి తగిన చర్యలు తీసుకునే దిశగా ఉన్నతాధికారులతో చర్చించి పునరుద్ధరణ కార్యక్రమాలు చేపట్టే దిశగా మంత్రి ఆనం ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం .పూర్వ వైభవానికి కృషి చేస్తున్నారు.

## కార్పొరేట్ సంస్థలు, ధనికులు, సంపన్న వ్యాపారస్తుల బడ్జెట్

### బిఎస్పీ నాయకులు హరిప్రసాద్

**అనంతపురం రూరల్ (తెలుగోడు), ఫిబ్రవరి 2 :**
ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ సమర్పించిన 2026-27 కేంద్ర బడ్జెట్ బడ్జెట్ పెట్టుబడీదారులకు అనుకూల మొగ్గు, అణగారిన వర్గాలు, ప్రభుత్వ రంగం మరియు అంబేద్కర్ రాజ్యాంగ దృక్పథంపై దృష్టి లేకపోవడం, సామాజిక న్యాయం, సమానత్వం, బాబా సాహెబ్ ఆదర్శాలపై సమానత్వం ప్రాధాన్యతతో లేకపోవడం విచారకరమని బిఎస్పీ నాయకులు హరిప్రసాద్ అన్నారు. “యువ శక్తి” మరియు “విక్షిత్ భారత్” అనే ఇతివృత్తంతో మౌలిక సదుపాయాలు, తయారీ, యువత నైపుణ్యం మరియు పథకాలపై బడ్జెట్ గొప్ప ప్రకటనలు చేసినప్పటికీ, అది మన దేశానికి వెన్నెముకగా ఉన్న పేదలు, అణగారిన, బహుజన సమాజ్, రైతులు, కార్మికులు మరియు అణగారిన వర్గాల ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. బడ్జెట్ పెద్ద కార్పొరేట్‌లు, సంపన్న వ్యాపారవేత్తలు మరియు ప్రైవేట్ రంగం నేతృత్వంలోని వృద్ధికి ప్రాధాన్యతనిచ్చే పెట్టుబడిదారీ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుంది, అదే సమయంలో ప్రజల నిజమైన అవసరాలను పక్కన పెడుతోందన్నారు.



# జైలర్ 2 లో షారూఖ్ ఖాన

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంపౌండ్ నుంచి రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ క్రేజీ సీక్వెల్ జైలర్ 2. తలైవా టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రానికి కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. సీక్వెల్‌లో శివరాజ్‌కుమార్, మోహన్ లాల్ పాత్రలు రిపీట్ కానున్నాయని ఇప్పటికే వార్తలు వచ్చాయి. మరోవైపు తాజాగా బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నాడని అప్‌డేట్ కూడా వచ్చింది. కాగా దీనిపై అఫీషియల్ న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. జైలర్ 2 నెక్స్ట్ షెడ్యూల్ ముంబైలో జరుగనుంది. తాజా సమాచారం ప్రకారం వచ్చే వారం షురూ కానున్న ఈ షెడ్యూల్‌లో షారుక్ ఖాన్ జాయిన్ అవ్వబోతున్నాడు. ఈ షెడ్యూల్‌లో షారుక్‌ఖాన్‌పై వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. మొత్తానికి నెల్సన్ దిలీప్ కుమార్ షారుక్ ఖాన్‌ను ఎలాంటి స్పెషల్ రోల్‌లో చూపించబోతున్నాడు.. తలైవా, షారుక్ ఖాన్ కాంబోలో సీన్లుంటాయా..? అన్నది తెలియాల్సి ఉంది. సిల్వర్ స్క్రీన్‌పై ఇద్దరు స్టార్ యాక్టర్లను చూసేందుకు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్, అభిమానులు. జైలర్ 2ను 2026 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని ఇప్పటికే రజినీకాంత్ క్లారిటీ కూడా ఇచ్చాడని తెలిసిందే. సీక్వెల్‌లో బాలీవుడ్ భామ విద్యాబాలన్‌తోపాటు కోలీవుడ యాక్టర్ సంతానం కీలక పాత్రల్లో నటిస్తున్నారని తెలుస్తుండగా.. మరి రాబోయే రోజుల్లో ఈ స్టార్ యాక్టర్లపై అఫీషియల్ అప్‌డేట్ ఏమైనా ఇస్తారేమో చూడాలి. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి, మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారని తెలిసిందే. సీక్వెల్‌లో ఎవరెవరుండబోతున్నారన్నదానిపై మేకర్స్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.



# ఓటీటిలో ట్రెండ్ అవుతున్న శంభాల

ఆది సాయికుమార్ నటించిన మిస్టిల్ థ్రిల్లర్ మూవీ 'శంబాల'. గతేడాది చివర్లో విడుదలైన ఈ సినిమా జనవరి 22న ఆహా వేదికగా ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. తాజాగా ఈ చిత్రం ఓటీటీలో రికార్డు సృష్టించింది. 10 రోజుల్లో 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ దాటి అత్యధికంగా వీక్షించిన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. ప్రేక్షకులకు చిత్రబృందం కృతజ్ఞతలు తెలిపింది. యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అర్చన అయ్యర్ హీరోయిన్. కథేంటంటే..: 1980వ దశకం నేపథ్యంలో సాగే కథ ఇది. వెయ్యేళ్ల చరిత్ర ఉన్న ఓ ఊరు శంబాల. అక్కడ ఆకాశం నుంచి ఓ ఉల్క పడుతుంది. అప్పటినుంచి ఊరిలో అనూహ్యమైన సంఘటనలు జరగడం మొదలవుతాయి. ఉన్నట్టుండి ఎవరో ఒకరు విచిత్రంగా ప్రవర్తిస్తూ హత్యలు చేస్తారు, ఆత్మహత్యలకు పాల్పడతారు. ఆ ఊరిలో కనిపించిన దేవి (అర్చన అయ్యర్) ఎవరు? విక్రమ్ నమ్ముకున్న సైన్స్‌కీ, ఊరి చరిత్ర వెనకున్న శాస్త్రానికి మధ్య సంఘర్షణ ఎలా సాగిందన్నది మిగతా కథ.



# అతడి ప్రవర్తన చూసి పక్కన పెట్టాను – మృణాల్

మాజీ ప్రియుడి గురించి మృణాల్ కామెంట్స్

కొన్ని రోజులుగా ప్రేమ, పెళ్లి అంశాల్లో వరుసగా వార్తల్లో ఉంటున్నారు నటి మృణాల్ ఠాకూర్. తాజాగా ఆమె తన మాజీ ప్రేమికుడి గురించి చెప్పి మరోసారి నెట్టింట వైరల్‌గా మారారు. అతడితో బంధం ముగిసిపోయినందుకు తానేమీ బాధ పడలేదని తెలిపారు. ఆమె నటించిన తాజా చిత్రం 'దో దీవానే శహర్ మే' ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన మాజీ ప్రేమికుడి గురించి ప్రస్తావించారు. నాకు దూకుడు ఎక్కువని నాతో ఉండలేనని బ్రేకప్ చెప్పాడు. నేను యాక్టింగ్ చేయడం కూడా తనకు నచ్చలేదు. విడిపోవడానికి అది కూడా ఓ కారణం. బ్రేకప్ చెప్పినందుకు నేనేం బాధపడలేదు. తన మనస్తత్వం గురించి జాలి పడ్డాను. అలాంటి వాళ్లతో కొనసాగడం కూడా కష్టమే. అందుకే విడిపోయాం. అలాంటివాళ్లతో ఉంటే భవిష్యత్తులో పిల్లలు కూడా అదే భావనలతో పెరుగుతారు. అది నాకు ఇష్టం లేదని మృణాల్ తెలిపారు.కొన్ని నెలలుగా మృణాల్ డేటింగ్ వార్తలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. నటుడు ధనుష్ తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ధనుష్ తనకు మంచి స్నేహితుడంటూ ఆ ప్రచారాన్ని మృణాల్ ఖండించారు. తర్వాత టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ తో ఆమె డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. వీటిపై స్పందిస్తూ.. 'ఇలాంటి రూమర్స్ వినడానికి కూడా హాస్యాస్పదంగా ఉంటాయి. వాళ్లు వార్తలు సృష్టిస్తుంటారు. వాటిని చూసి నేను నవ్వుకుంటాను. ఫ్రీ పీఆర్ స్టంట్స్ ఇవి' అంటూ వాటికి చెక్ పెట్టారు.





# మూవీగా వస్తోన్న మీర్జాపూర్ సిరీస్

యాక్షన్ క్రైం థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచిన ఫ్రాంచైజీ సిరీస్ మీర్జాపూర్. ఈ సిరీస్‌లో ఇప్పటికే మూడు సీజన్లు సందడి చేశాయి. పవర్ ఫుల్ క్యారెక్టర్లతో సాగే మూడు సీజన్లకు ప్రేక్షకుల వద్ద నుంచి అదిరిపోయే స్పందన వచ్చింది. కాగా ఈ యూనివర్స్‌ను మరింత ఎక్కువ మంది ప్రేక్షకులకు అందించేందుకు మేకర్స్ సరికొత్త ప్లాన్‌తో వస్తున్నారు. మీర్జాపూర్ ఇక ఫీచర్ ఫిల్మ్‌గా రానుంది. ఈ సినిమా కథను థియేటర్లలో అద్భుతమైన థియాట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా డిజైన్ చేశారని ఇన్‌సైడ్ టాక్. మీర్జాపూర్ ది ఫిల్మ్ అధికారికంగా షూటింగ్ పూర్తి చేసుకుంది. ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకున్న ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉందని తెలియజేశారు. క్రైం సాగాను బిగ్ స్క్రీన్‌పై ఎలా చూపించబోతున్నారని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. ఈ చిత్రంలో పాపులర్ యాక్టర్లు పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గుర్మీత్ సింగ్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి పునీత్ కృష్ణ కథనందిస్తున్నారు. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రితేశ్ సిధ్వానీ, ఫర్హాన్ అక్తర్ నిర్మిస్తున్నారు. విడుదలకు సంబంధించిన వివరాలపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. గుర్మీత్‌సింగ్, ఆనంద్ అయ్యర్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన మీర్జాపూర్ వెబ్ సిరీస్‌లో పంకజ్ త్రిపాఠి, శ్వేతా త్రిపాఠి, అలీ ఫజల్, హర్షిత గౌర్, విజయవర్మ తదితరులు నటించారు.

# కొత్త తారలతో మ్యాడ్ 3 చిత్రీకరణ

టాలీవుడ్‌లో యూత్‌ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌లుగా భారీ విజయాలను అందుకున్న 'మ్యాడ్', 'మ్యాడ్ 2' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్లుగా నిలిచిన విషయం తెలిసిందే. దర్శకుడు కళ్యాణ్ శంకర్ తెరకెక్కించిన ఈ రెండు చిత్రాలు యువతను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఫన్, ఫ్రెండ్‌షిప్, కాలేజ్ బ్యాక్‌డ్రాప్‌తో సాగిన ఈ సిరీస్‌కు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది. నార్నె నవీన్, రామ్ నితిన్, సంగీత్ శోభన్ హీరోలుగా నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఈ సక్సెస్‌ఫుల్ ఫ్రాంచైజీకి కొనసాగింపుగా 'మ్యాడ్ 3' ను తెరపైకి తీసుకురావడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించిన నిర్మాతలు, ఈసారి కొత్త కాన్సెప్ట్‌తో పాటు కొత్త కాస్టింగ్‌ను కూడా పరిచయం చేయాలని భావిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. గత చిత్రాల్లో కనిపించిన హీరోల స్థానంలో ఈసారి కొత్త యువ నటులను తీసుకొస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త కాస్టింగ్‌లో భాగంగా 'లిటిల్ హార్ట్స్' ఫేమ్ జేయ్ కృష్ణ, 'కోర్ట్' ఫేమ్ హర్ష్ రోషన్ పేర్లు వినిపిస్తున్నాయి. యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహిస్తూ ఫ్రెష్ ఫేస్‌లతో ఈ చిత్రాన్ని రూపొందించాలన్న ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో సినిమాకు 'మ్యాడ్ జూనియర్స్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు ఫిల్మ్‌నగర్‌లో ప్రచారం జరుగుతోంది. టైటిల్ ద్వారా కూడా ఈ చిత్రం కొత్త తరం యువత కథగా ఉండబోతుందనే సంకేతాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైనట్లు సమాచారం. త్వరలోనే ఫస్ట్ లుక్, టీజర్ వంటి అప్డేట్స్ విడుదల చేసే అవకాశముంది. హాస్యం, ఫ్రెండ్‌షిప్, కాలేజ్ లైఫ్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రం రూపొందనుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.